# భవిష్య

## తెలుగు వాచకం

# కీ బుక్

## క్లాస్ : 1-5

Sadhana Publications
- Enlightening Minds

Hyderabad

# భవిష్య తెలుగు–1

## పేజీ నెం.18

**అ) పదాలు**

| | | |
|---|---|---|
| 1) తల | 2) కడవ | 3) గడప |
| 4) తడక | 5) పడగ | 6) నగ |
| 7) లత | 8) మర | 9) వల |
| 10) తపన | 11) మర | 12) పడమర |

**ఆ) జతపరచండి**

జడ

దండ

డమరు

వల

తల



## పేజీ నెం.20

**అ)** 2) రాముడు 3) తొమ్మిది సార్లు

## పేజీ నెం.21

**ఇ)** 1) నీటిలో పడవ ఉన్నది.

2) పడవలో కడవ ఉన్నది.

**ఈ)** పడవ

## పేజీ నెం.23

**అ)** 2) బంతి

**ఆ)** కా గా చా టా డా తా దా నా పా బా మా యా రా లా వా శా షా సా హా ళా

**ఇ)**

| | | |
|---|---|---|
| 1) నాటకం | 2) తామర | 3) తారంగం |
| 4) సాగరం | 5) దారం | 6) గానం |

**ఈ)** తార

## పేజీ నెం.24

అ) 2) గిరిజ 3) చిలుక

## పేజీ నెం.25

ఆ) కి గి చి టి డి తి ది ని పి బి మి యి రి లి వి శి షి సి హి ళి

ఇ) 1) గిలక 2) గిరిజ 3) గిరి 4) గిలగిల

1) చిలుక 2) చిటపట 3) చివర 4) చింత

ఈ) చింతకాయ

## పేజీ నెం.26

అ) 1) నిమ్మకాయ 2) మూడు సార్లు

## పేజీ నెం.27

ఆ) కీ గీ చీ టీ డీ తీ దీ నీ పీ బీ మీ యీ రీ లీ వీ శీ షీ సీ హీ ళీ

ఇ) 1) చీమ 2) వీణ 3) పీట 4) సీసా

ఈ) దీపం

## పేజీ నెం.28


అ) 1) మిరపకాయ 2) కిటికి 3) చీకటి

4) రామబాణం 5) పాలసీసా 6) గడప

7) తీపిలడ్డు 8) చాకలి వాడు 9) మావటి వాడు

10) తామర పువ్వు 11) తాటి పండు 12) గరిక

ఆ) (ఎ) (బి)



## పేజీ నెం.31

అ) 2) అమ్మ

3) నారింజ పండు, రేగి పండు

ఆ) కు గు చు జు టు డు తు దు ను పు బు యు రు లు వు శు షు సు హు ళు

ఇ) 1) గులాబి 2) తువ్వాల 3) కుడి

ఈ) గులాబి

## పేజీ నెం.33

అ) 1) కూరగాయలు

2) గోపి, రవి, రమ

3) దొండకాయలు, బెండకాయలు, వంకాయలు, చిక్కుడు కాయలు

ఆ) కూ గూ చూ జూ టూ డూ తూ దూ నూ పూ బూ మూ యూ రూ లూ వూ శూ షూ సూ హూ ళూ

ఇ) 1) పూజ 2) గూడు 3) గులాబీలు

ఈ) పూల దండ

## పేజీ నెం.34

అ) 1) గృహము

2) నాలుగు సార్లు

3) గృహము

## పేజీ నెం.35

ఆ) కృ గృ చృ జృ టృ డృ తృ దృ నృ పృ బృ మృ యృ రృ లృ వృ శృ షృ సృ హృ ళృ
కౄ గౄ చౄ జౄ టౄ డౄ తౄ దౄ నౄ పౄ బౄ మౄ యౄ రౄ లౄ వౄ శౄ షౄ సౄ హౄ ళౄ

ఇ) 1) కృపాణం 2) గృహము 3) మృగాలు
4) మృదంగం 5) వృథా

ఈ) మృగం

## పేజీ నెం.36

ఆ) 1) పురుగు 2) పులుసు 3) పుదీనా 4) పునుగులు

1) కూజ 2) కూతురు 3) కూలి 4) కూత

ఇ) (ఎ) (బి)

రూపాయి
కృషీవలుడు
వృషభము
వృక్షము
గృహము



## పేజీ నెం.40

అ) 1) చింటూ, గిరిజ, మురళి, గోపి

2) అరటిపండు

ఆ) కె గె చె జె టె డె తె దె నె పె బె మె యె రె లె వె శె షె సె హె ళె

ఇ) 1) తె – తెర, తెలుపు

2) కె – కెంపురంగు, కెరటం

ఈ) 1) చెరుకు రసం – సెంటు – టెంక – కెంపు – పెసలు

ఉ) జెండా

## పేజీ నెం.42

అ) 2) కేక్‌ని కట్ చేసింది

3) పేరమ్మ

4) కేక్

ఆ) కే గే చే జే టే డే తే దే నే పే బే మే యే రే లే వే శే షే సే హే ళే

**ఇ)** 1) కేటుగాడు 2) తేలు 3) నేరేడు

4) గేదె 5) మేక 6) వేరు

**ఈ)** 1) చిలుక జామపండు తింటోంది.

2) నీటి లోన పడవ ఉంది.

**ఉ)** చేమంతి

## పేజీ నెం.44

**అ)** 2) తొమ్మిది సార్లు

**ఆ)** కై గై చై జై టై డై తై దై నై పై బై మై యై రై లై వై శై షై సై హై ళై

**ఇ)** 1) పైరు 2) పైకం 3) పైపు 4) పైసలు

**ఈ)** 1) ా – కాటుక 2) ి – గిలక 3) ు – పూజ

4) ై – పైరు 5) ే – నేస్తం

**ఉ)** సైకిల్

## పేజీ నెం.45

**అ)** 2) ఇ ( ి ) = గిలక, చిలక 3) ఐ ( ై ) = రైలు, రైతు

4) ఊ ( ూ ) = కూర, గూడు 5) ఋ ( ృ ) = గృహము, కృప

6) ఉ ( ు ) = పులుపు, గురువు 7) ఏ ( ే ) = పేరు, గేటు

8) ౠ (ౄ) = కౄరుడు, కౄరమృగం 9) ఆ (ా) = చాట, గాజులు

10) ఈ ( ీ ) = చీర, చీకటి 11) ఎ (ె) = గెల, గెలుపు

**ఆ)** పూల గంప

## పేజీ నెం.47

**ఆ)** కొ గొ చొ జొ టొ డొ తొ దొ నొ పొ బొ మొ యొ రొ లొ వొ శొ షొ సొ హొ ళొ

**ఇ)**

| | | |
|---|---|---|
| 1) పొగరు | 2) కొలువు | 3) కొసరు |
| 4) గొలుసు | 5) గొడవ | 6) బొంగరం |

**ఈ)**

| | | | |
|---|---|---|---|
| 1) తొందర | 2) తొన | 3) తొలుత | 4) తొలుగు |
| 1) దొండ | 2) దొంగ | 3) దొర | 4) దొంతర |

## పేజీ నెం.48

**ఉ)** 1) గొడుగు 2) దొంగ 3) బొంగరం

**ఊ)** బొంగరం

## పేజీ నెం.50

**ఆ)** కో గో చో జో టో డో తో దో నో పో బో మో యో రో లో వో శో షో సో హో ళో

**ఇ)**

| | | |
|---|---|---|
| 1) నారింజ | 2) గిలక | 3) పురుగు |
| 4) రూపాయి | 5) గోదాము | 6) కాలు |
| 7) కొంగ | 8) కోతి | 9) గోడ |

**ఈ)**

| | | |
|---|---|---|
| 1) గొలుసు | 2) బాటలు | 3) తరంగం |
| 4) వల | 5) మాట | 6) గంట |

## పేజీ నెం.51

**ఉ)** 1) కోతి 2) కోటు 3) గోడ 4) గోళ్ళకు

**ఊ)** కోతి

## పేజీ నెం.53

**ఆ)** కౌ గౌ చౌ జౌ టౌ డౌ తౌ దౌ నౌ పౌ బౌ మౌ యౌ రౌ లౌ వౌ శౌ షౌ సౌ హౌ ళౌ

ఇ) 1) గుడి 2) గోరు 3) పొదుపు

4) పురుగు 5) తూనీగ 6) పౌరుషం

7) కెరటం 8) మాల 9) పెసలు

10) పేరు

ఈ) 1) గాలి పటం ఎగురుతోంది.

2) నీటిలో పడవ ఉంది.

3) బొంగరం తిరుగుతోంది.

## పేజీ నెం.54

ఉ) ఎ) 1) తగిలి 2) రగిలి

బి) 1) పగిలి 2) లోగిలి


ఊ) నౌక

## పేజీ నెం.55

అ) 1) ఏ 2) బ 3) గొ

4) చి 5) గు

ఆ) (ఎ) (బి)




ఇ) కమలం

## పేజీ నెం.59

**అ)** 2) పూలు, కొబ్బరికాయ

3) బంధువులు

**ఆ)** కం గం చం జం టం డం తం దం నం పం బం మం యం రం లం వం శం షం సం హం ళం

కః గః చః జః టః డః తః దః నః పః బః మః యః రః లః వః శః షః సః హః ళః

**ఇ)** 1) వంకాయ 2) చింతకాయ 3) దొండకాయ

4) బెండకాయ 5) అంగడి 6) బంధువులు

## పేజీ నెం.60

**ఈ)** 1) కంచం 2) చందనం 3) గంట

4) పంది 5) బంతి

**ఉ)** ఎ) 1) కడవ 2) పడవ

బి) 1) అలక 2) పలక

**ఊ)** గంట

## పేజీ నెం.63

నెమలి

తామర

## పేజీ నెం.64

గున్న ఏనుగు గుంటలో పడిపోయింది.

ఏనుగుల మంద వచ్చి ఆలోచన చేసాయి.

గున్న ఏనుగును బయటికి తీసాయి.

# భవిష్య తెలుగు–2

## పేజీ నెం.6

అ) 1) య ర ల వ

2) త థ ద ధ న

3) ట ఠ డ ఢ ణ

ఆ) 1) ఇ = ఇటుక, ఇసుక 2) ఉ = ఉడత, ఉంగరం

3) ఆ = ఆట, ఆశ 4) ఎ = ఎలుక, ఎర

ఇ)

| (ఎ) | (బి) |
|---|---|
| ు | అంగడి |
| ో | పూలు |
| ా | కోతి |
| అం | పులి |

## పేజీ నెం.10

అ)

| (ఎ) | (బి) |
|---|---|
| ై | కొంగ |
| ొ | రైలు |
| ా | గౌను |
| ృ | కూర |
| ౌ | కృప |

**ఆ)**

1) క కా కి కీ కు కూ కృ కౄ కె కే కై కొ కో కౌ కం కః

2) గ గా గి గీ గు గూ గృ గౄ గె గే గై గొ గో గౌ గం గః

3) చ చా చి చీ చు చూ చృ చౄ చె చే చై చొ చో చౌ చం చః

4) జ జా జి జీ జు జూ జృ జౄ జె జే జై జొ జో జౌ జం జః

5) ట టా టి టీ టు టూ టృ టౄ టె టే టై టొ టో టౌ టం టః

6) డ డా డి డీ డు డూ డృ డౄ డె డే డై డొ డో డౌ డం డః

## పేజీ నెం.12

**అ)** 1) ఎనిమిది సార్లు

**ఆ)** క్క క్కా క్కి క్కీ క్కు క్కూ క్కృ క్కౄ క్కె క్కే క్కై క్కొ క్కో క్కౌ క్కం క్కః

**ఇ)** 1) పూల మొక్క 2) చిక్కు లెక్క

3) పక్షి రెక్క 4) చిక్కుడు కాయ

**ఈ)**

| (ఎ) | (బి) |
|---|---|
| అరటి | ముక్క |
| చిలుక | మొక్క |
| పూల | తొక్క |
| ఉక్కు | చుక్క |
| చక్కని | ముక్కు |

**ఉ)** పూల కుండీ

## పేజీ నెం.14

ఆ) గ గ్గా గ్గి గ్గీ గ్గు గ్గూ గ్గృ గ్గౄ గ్గె గ్గే గ్గై గ్గొ గ్గో గ్గౌ గ్గం గ్గః

ఇ) 1) విగ్గు 2) జగ్గు 3) మగ్గం 4) బొగ్గుల

ఈ) (ఎ) (బి)

| (ఎ) | (బి) |
|---|---|
| 1) దగ్గు | 1) పగ్గం |
| 2) రగ్గు | 2) మగ్గం |
| 3) ముగ్గు | 3) లగ్గం |

ఉ) అగ్గి

## పేజీ నెం.16

ఆ) చ్చ చ్చా చ్చి చ్చీ చ్చు చ్చూ చ్చృ చ్చౄ చ్చె చ్చే చ్చై చ్చొ చ్చో చ్చౌ చ్చం చ్చః

ఇ) 1) పచ్చి పులుసు 2) పచ్చీసు ఆట

3) గచ్చు నేల 4) పుచ్చకాయ

ఈ) 1) రామాఫలం 2) ఫణి

3) సతి 4) బాణం 5) మామిడి

ఉ) మచ్చల ఆవు

## పేజీ నెం.18

**ఆ)** జ్జ జ్జా జ్జి జ్జీ జ్జు జ్జూ జ్జృ జ్జౄ జ్జె జ్జే జ్జై జ్జొ జ్జో జ్జౌ జ్జం జ్జః

**ఇ)**

| (ఏ) | (బి) |
|---|---|
| మజ్జిగ | పాప |
| బజ్జీల | గజ్జెలు |
| బుజ్జి | పులుసు |
| కాలి | కొట్టు |

**ఈ)** 1) కడవ  2) వల

3) కలప  4) పడవ  5) కంద

**ఉ)** పూల సజ్జ

## పేజీ నెం.19

**అ)** 1) క్క = పక్క, రెక్క  2) చ్చ = పచ్చని, వెచ్చని

3) జ్జ = సజ్జ, బొజ్జ

**ఆ)** 1) బుగ్గ  2) మొగ్గ  3) అగ్గి  4) బొగ్గు

**ఇ)** 1) గచ్చు నేల  3) అక్క ముక్కెర

2) కాలి గజ్జెలు  4) పాల బుగ్గలు  5) తాత బొజ్జ

**ఈ)** 1) క్క క్కా క్కి క్కీ క్కు క్కూ క్కృ క్కౄ క్కె క్కే క్కై క్కొ క్కో క్కౌ క్కం క్కః

2) గ్గ గ్గా గ్గి గ్గీ గ్గు గ్గూ గ్గృ గ్గౄ గ్గె గ్గే గ్గై గ్గొ గ్గో గ్గౌ గ్గం గ్గః

3) చ్చ చ్చా చ్చి చ్చీ చ్చు చ్చూ చ్చృ చ్చౄ చ్చె చ్చే చ్చై చ్చొ చ్చో చ్చౌ చ్చం చ్చః

4) జ్జ జ్జా జ్జి జ్జీ జ్జు జ్జూ జ్జృ జ్జౄ జ్జె జ్జే జ్జై జ్జొ జ్జో జ్జౌ జ్జం జ్జః

## పేజీ నెం.23

ఆ) ట టా టి టీ టు టూ టృ టౄ టె టే టై టొ టో టౌ టం టః

ఇ) 1) మట్టిగుట్ట 2) పట్టి మంచం

3) అట్టపెట్టి 4) పిట్ట కూత

ఈ) 1) పట్టుచీర 2) ఉట్టి 3) తేనెపట్టు

4) నట్టు 5) మట్టెలు

ఉ) కూరగాయల బుట్ట

## పేజీ నెం.24

అ) 3) ఖంగుమన్నది

## పేజీ నెం.25

ఆ) డ్డ డ్డా డ్డి డ్డీ డ్డు డ్డూ డ్డృ డ్డౄ డ్డె డ్డే డ్డై డ్డొ డ్డో డ్డౌ డ్డం డ్డః

ఇ) 1) పడవ 2) వల

3) నగ 4) వడ 5) పడగ

ఈ) ఎ) 1) వడ్డన 2) గడ్డము

బి) 1) వడ్డీలు 2) కడ్డీలు

ఉ) గడ్డ పార

## పేజీ నెం.27

ఆ) త్త త్తా త్తి త్తీ త్తు త్తూ త్తృ త్తౄ త్తె త్తే త్తై త్తొ త్తో త్తౌ త్తం త్తః

ఇ) 1) విత్తనం 2) నత్త 3) కొత్త 4) గిత్త

ఇ) 1) మెత్తని దిండు 2) కొత్త అంగి

3) పత్తి విత్తనం 4) గుత్తి వంకాయకూర

ఉ) మొక్కజొన్న పొత్తు

## పేజీ నెం.28

ఆ) ద్ద ద్దా ద్ది ద్దీ ద్దు ద్దూ ద్దృ ద్దౄ ద్దె ద్దే ద్దై ద్దొ ద్దో ద్దౌ ద్దం ద్దః

## పేజీ నెం.29

ఇ)

(ఎ) 1) గిద్ద 2) బద్ద 3) గద్ద

4) సుద్ద 5) ముద్ద

(బి) 1) ఎద్దు 2) దుద్దు 3) పద్దు

4) గుద్దు 5) మొద్దు

ఈ) 1) ఎద్దుల బండి 2) అద్దాల మేడ

3) చెవి దుద్దులు 4) పెద్దల మాట

ఉ) 1) నిద్దర 2) ఎద్దు 3) అద్దం

ఊ) ఎద్దుల బండి

## పేజీ నెం.31

**అ)** 1) గేయంలో “అన్న” పదం ఆరు (6) సార్లు వచ్చింది.

2) అన్న తోటలో నుంచి మామిడి కాయలు తెంపి తెచ్చాడు.

3) నాన్నను చూసిన మా అన్న గొప్పగ నాటకమాడాడు.

**ఆ)** న్న న్నా న్ని న్నీ న్ను న్నూ న్నృ న్నౄ న్నె న్నే న్నై న్నొ న్నో న్నౌ న్నం న్నః

**ఇ)**

| | | | |
|---|---|---|---|
| 1) | క్క | = | కుక్క , రెక్క |
| 2) | గ్గ | = | ముగ్గు, మొగ్గ |
| 3) | చ్చ | = | పచ్చిక, గచ్చునేల |
| 4) | జ్జ | = | సజ్జ, బొజ్జ |
| 5) | ట్ట | = | పిట్ట, బొట్టు |
| 6) | డ్డ | = | గుడ్డు, గొడ్డు |
| 7) | త్త | = | చెత్త, కొత్త |
| 8) | ద్ద | = | అద్దం, మద్దెల |
| 9) | న్న | = | వెన్న, జున్ను |

**ఊ)** కన్ను

## పేజీ నెం.32

**ఆ)**

(ఎ) 1) అట్ట 2) బుట్ట 3) మిట్ట

4) బట్ట 5) గుట్ట

(బి) 1) లడ్డు 2) గుడ్డు 3) దుడ్డు

4) తెడ్డు 5) జిడ్డు

ఆ) 1) నిద్దర 2) బద్ధకం 3) గిద్ద

4) గుద్దులు 5) చద్ది అన్నం 6) అద్దం

ఇ) 1) కన్ను 2) చెట్టు 3) బొద్దింక

ఇ) 1) ట్ట ట్టా ట్టి ట్టీ ట్టు ట్టూ ట్టృ ట్టౄ ట్టె ట్టే ట్టై ట్టొ ట్టో ట్టౌ ట్టం ట్టః

2) డ్డ డ్డా డ్డి డ్డీ డ్డు డ్డూ డ్డృ డ్డౄ డ్డె డ్డే డ్డై డ్డొ డ్డో డ్డౌ డ్డం డ్డః

3) త్త త్తా త్తి త్తీ త్తు త్తూ త్తృ త్తౄ త్తె త్తే త్తై త్తొ త్తో త్తౌ త్తం త్తః

4) ద్ద ద్దా ద్ది ద్దీ ద్దు ద్దూ ద్దృ ద్దౄ ద్దె ద్దే ద్దై ద్దొ ద్దో ద్దౌ ద్దం ద్దః

5) న్న న్నా న్ని న్నీ న్ను న్నూ న్నృ న్నౄ న్నె న్నే న్నై న్నొ న్నో న్నౌ న్నం న్నః

## పేజీ నెం.34

అ) ప్ప ప్పా ప్పి ప్పీ ప్పు ప్పూ ప్పృ ప్పౄ ప్పె ప్పే ప్పై ప్పొ ప్పో ప్పౌ ప్పం ప్పః

## పేజీ నెం.35

ఆ) 1) ఉప్పు 2) తప్పు 3) మెప్పు

4) చెప్పు 5) పప్పు

ఇ) ఎ) 1) అప్పడం 2) చెప్పడం

బి) 1) గొప్పలు 2) కప్పలు

ఉ) చెప్పుల జత

## పేజీ నెం.36

ఆ) 1) ఏడు సార్లు

## పేజీ నెం.37

ఆ) బ్బ బ్బా బ్బి బ్బీ బ్బు బ్బూ బ్బృ బ్బౄ బ్బె బ్బే బ్బై బ్బొ బ్బో బ్బౌ బ్బం బ్బః

ఇ) (ఎ) (బి)

| (ఎ) | (బి) | |
|---|---|---|
| డబ్బా | వాన | 1. డబ్బా మూత |
| కొబ్బరి | లము | 2. కొబ్బరి పచ్చడి |
| మబ్బుల | మూత | 3. మబ్బుల వాన |
| గబ్బి | పచ్చడి | 4. గబ్బిలము |

ఈ) 1) వాచకం 2) వానలు 3) నాటకం

4) ఫణి 5) వాగులు

ఉ) రుబ్బు రోలు

## పేజీ నెం.39

అ) మ్మ మ్మా మ్మి మ్మీ మ్ము మ్మూ మ్మృ మ్మౄ మ్మె మ్మే మ్మై మ్మొ మ్మో మ్మౌ మ్మం మ్మః

ఆ)

| (ఎ) | (బి) | |
|---|---|---|
| తుమ్మ | తెమ్మెర | 1. తుమ్మ చెట్టు |
| పూల | మాట | 2. పూల తెమ్మెర |
| అమ్మ | చెట్టు | 3. అమ్మ మాట |

ఈ) బొమ్మ

## పేజీ నెం.40

అ)

(ఎ) 1) కప్ప 2) చిప్ప 3) గొప్ప

4) చొప్ప 5) రెప్ప

(బి) 1) మబ్బు 2) రుబ్బు 3) గబ్బు

4) డబ్బు 5) సబ్బు

ఆ) 1) అబ్బాయి 2) తుమ్మెద 3) రుబ్బురోలు

4) అప్పడం 5) నిమ్మకాయ

ఇ)

| (ఎ) | (బి) | | |
|---|---|---|---|
| తుమ్మ | మాట | - | తుమ్మ చెట్టు |
| మబ్బుల | చెట్టు | - | మబ్బుల వాన |
| చెప్పుల | వాన | - | చెప్పుల జత |
| అమ్మ | రిల్లు | - | అమ్మ మాట |
| బొమ్మ | జత | - | బొమ్మరిల్లు |

ఈ) 1) ప్ప ప్పా ప్పి ప్పీ ప్పు ప్పూ ప్పృ ప్పౄ ప్పె ప్పే ప్పై ప్పొ ప్పో ప్పౌ ప్పం ప్పః

2) బ్బ బ్బా బ్బి బ్బీ బ్బు బ్బూ బ్బృ బ్బౄ బ్బె బ్బే బ్బై బ్బొ బ్బో బ్బౌ బ్బం బ్బః

3) మ్మ మ్మా మ్మి మ్మీ మ్ము మ్మూ మ్మృ మ్మౄ మ్మె మ్మే మ్మై మ్మొ మ్మో మ్మౌ మ్మం మ్మః

## పేజీ నెం.43

ఆ) య్య య్యా య్యి య్యీ య్యు య్యూ య్యృ య్యౄ య్యె య్యే య్యై య్యొ య్యో య్యౌ య్యం య్యః

ఇ) 1) గాజు కంచాలు 2) గాజు తలుపులు 3) గాజు బొమ్మ

4) గాజు కప్పులు

ఈ) నుయ్యి

## పేజీ నెం.44

అ) 1) బుర్రు, తుర్రు, కిర్రు, గుర్రు, కర్రి, కర్ర, సుర్రు

## పేజీ నెం.45

అ) ర్ర ర్రా ర్రి ర్రీ ర్రు ర్రూ ర్రృ ర్రౄ ర్రె ర్రే ర్రై ర్రొ ర్రో ర్రౌ ర్రం ర్రః

**ఇ)** 2) సముద్రంలో చేపలు ఉంటాయి.

3) సముద్రంలో పడవలు ఉంటాయి.

4) సముద్రంలో దొంగలు ఉంటారు.

5) సముద్రంలో ఈతగాళ్ళు ఉంటారు.

6) సముద్రంలో ఖనిజాలు ఉంటాయి.

7) సముద్రంలో నీరు ఉంటుంది.

8) సముద్రంలో సుడిగుండాలు వస్తాయి.

**ఈ)** 1) తొ్ర 2) బొ్ర 3) క్ర

**ఉ)** మర్రి చెట్టు

## పేజీ నెం.46

**అ)** ల్ల ల్లా ల్లి ల్లీ ల్లు ల్లూ ల్లృ ల్లౄ ల్లె ల్లే ల్లై ల్లొ ల్లో ల్లౌ ల్లం ల్లః

## పేజీ నెం.47

**అ)** 1) బల్లి పిల్ల 2) గొల్లవాడు 3) తెల్ల కాగితం

4) ఉల్లిపాయ 5) చిల్లు గారె 6) చెల్లి గాజులు

**ఇ)** ఎ) 1) చెల్లెలు 2) మల్లెలు

బి) 1) పల్లీలు 2) గల్లీలు

**ఈ)** 1) చెల్లెలు 2) ఇల్లు 3) బెల్లము

4) వెల్లుల్లి 5) ఉల్లాసం 6) నల్లబల్ల

**ఉ)** పిల్లి

## పేజీ నెం.48

**అ)** 3) అవ్వ చెల్లికి తల దువ్వి జడవేసి పూలు పెట్టింది.

4) చెల్లి అవ్వ దగ్గరికి దువ్వెన తెచ్చింది.

## పేజీ నెం.49

ఆ) వ్వ వ్వా వ్వి వ్వీ వ్వు వ్వూ వ్వృ వ్వౄ వ్వె వ్వే వ్వై వ్వొ వ్వో వ్వౌ వ్వం వ్వః

ఇ) 1) చెట్టు మీద గువ్వ ఉంది.

2) పాప కాలికి మువ్వలు ఉన్నాయి.

3) పొయ్యిలో నిప్పు రవ్వలు లేచాయి.

4) వాకిలిలో దివ్వెలు పెట్టారు.

5) పిల్లి ద్వారం దగ్గర ఉంది.

ఈ) 1) గువ్వ 2) మువ్వ 3) అవ్వ 4) రవ్వ

ఉ) గువ్వల జంట

## పేజీ నెం.50

అ) 2) కర్షకుడు

3) పంటలు పండడం లేదని కర్షకుడు బాధపడుతున్నాడు.

## పేజీ నెం.51

ఆ) శ్శ శ్శా శ్శి శ్శీ శ్శు శ్శూ శ్శృ శ్శౄ శ్శె శ్శే శ్శై శ్శొ శ్శో శ్శౌ శ్శం శ్శః

ష్ష ష్షా ష్షి ష్షీ ష్షు ష్షూ ష్షృ ష్షౄ ష్షె ష్షే ష్షై ష్షొ ష్షో ష్షౌ ష్షం ష్షః

ఇ) ఎ) 1) వర్షము 2) ఘర్షణ

బి) 1) హర్షము 2) శీర్షము

ఈ)

| | (ఎ) | (బి) | |
|---|---|---|---|
| 1. | వర్ష | సనుడు | 1. వర్ష ఋతువు |
| 2. | మన | ఋతువు | 2. మనశ్శాంతి |
| 3. | దుశ్శా | శ్శాంతి | 3. దుశ్శాసనుడు |

ఉ) వర్షము

## పేజీ నెం.52

అ)
1) య్య = కొయ్య, నుయ్యి
2) ర్ర = కర్ర, తొర్ర
3) ల్ల = అల్లం, రవ్వ
4) వ్వ = అవ్వ, రవ్వ
5) శ్శ = విమర్శ, మనశ్శాంతి

ఆ)
1) చెట్టు తొర్రలో పాము ఉంది.
2) బర్రె గిరిజ కాలు తొక్కింది.
3) కొట్టంలో నుంచి కర్రి ఆవు అరుస్తోంది.

ఇ)

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) | బల్ల = Table | | 2) | కుర్చీ = Chair | |
| 3) | నల్లపిల్లి = Black Cat | | 4) | వర్షపు జల్లు = Rain Water | |

## పేజీ నెం. 53

ఈ)

| (ఎ) | (బి) |
|---|---|
| తాత | ఆయుష్షు |
| దీర్ఘ | పెన్షన్ |
| పైరుపై | దర్శనం |
| తిరుపతి | వార్షికము |
| పాఠశాల | వర్షము |

ఉ)
1) య్య య్యా య్యి య్యీ య్యు య్యూ య్యృ య్యౄ య్యె య్యే య్యై య్యొ య్యో య్యౌ య్యం య్యః
2) ర్ర ర్రా ర్రి ర్రీ ర్రు ర్రూ ర్రృ ర్రౄ ర్రె ర్రే ర్రై ర్రొ ర్రో ర్రౌ ర్రం ర్రః
3) ల్ల ల్లా ల్లి ల్లీ ల్లు ల్లూ ల్లృ ల్లౄ ల్లె ల్లే ల్లై ల్లొ ల్లో ల్లౌ ల్లం ల్లః
4) వ్వ వ్వా వ్వి వ్వీ వ్వు వ్వూ వ్వృ వ్వౄ వ్వె వ్వే వ్వై వ్వొ వ్వో వ్వౌ వ్వం వ్వః
5) శ్శ శ్శా శ్శి శ్శీ శ్శు శ్శూ శ్శృ శ్శౄ శ్శె శ్శే శ్శై శ్శొ శ్శో శ్శౌ శ్శం శ్శః
6) ష్ష ష్షా ష్షి ష్షీ ష్షు ష్షూ ష్షృ ష్షౄ ష్షె ష్షే ష్షై ష్షొ ష్షో ష్షౌ ష్షం ష్షః

## పేజీ నెం. 54

**అ)** 3) గోపి తాత గారికి నమస్కరించాడు.

## పేజీ నెం. 55

**ఆ)** స్స స్సా స్సి స్సీ స్సు స్సూ స్సృ స్సౄ స్సె స్సే స్సై స్సొ స్సో స్సౌ స్సం స్సః

**ఇ)** 1) శివధనస్సు 2) ముని తపస్సు 3) మంచి మనస్సు

4) ఇంద్ర ధనస్సు

**ఈ)** 1) తపస్సు 2) ఉషస్సు 3) మనస్సు

4) సరస్సు 5) వయస్సు

**ఉ)** ధనస్సు

## పేజీ నెం. 56

**అ)** 3) తాత కళ్ళలో బాధ నీళ్ళు ఉన్నవి.

## పేజీ నెం. 57

**ఆ)** హ్వ హ్వా హ్వి హ్వీ హ్వు హ్వూ హ్వృ హ్వౄ హ్వె హ్వే హ్వై హ్వొ హ్వో హ్వౌ హ్వం హ్వః

ళ్ళ ళ్ళా ళ్ళి ళ్ళీ ళ్ళు ళ్ళూ ళ్ళృ ళ్ళౄ ళ్ళె ళ్ళే ళ్ళై ళ్ళొ ళ్ళో ళ్ళౌ ళ్ళం ళ్ళః

**ఇ)** ళ్ళ = కళ్ళు, గోళ్ళు, ముళ్ళు

**ఈ)** 1) తాత కళ్ళకి కళ్ళజోడు ఉంది.

2) రాధ గోళ్ళకి రంగు వేసుకుంది.

3) గోపి గళ్ళ అంగి వేసుకున్నాడు.

4) ముగ్గులతో వాకిళ్ళు అందంగా ఉన్నాయి.

5) ఏడ్చి ఏడ్చి పాప చెక్కిళ్ళు ఎర్రబడ్డాయి.

6) ఎక్కిళ్ళు వచ్చాయని గోపి నీళ్ళు తాగాడు.

**ఉ)** కళ్ళ జోడు

## పేజీ నెం. 59

ఆ) క్ష క్షా క్షి క్షీ క్షు క్షూ క్షృ క్షౄ క్షె క్షే క్షై క్షొ క్షో క్షౌ క్షం క్షః

ఆ) ఎ) 1) దక్షణ 2) అక్షరం

బి) 1) తక్షణం 2) రక్షణ

ఇ) 1) కక్ష 2) గాయం 3) భక్షణ

4) మలుపు 5) రమ 6) రక్షణ

ఈ) అక్షరం

## పేజీ నెం. 61

అ) 3) పదహారు సార్లు

ఆ) ఙ్ఞ ఙ్ఞా ఙ్ఞి ఙ్ఞీ ఙ్ఞు ఙ్ఞూ ఙ్ఞృ ఙ్ఞౄ ఙ్ఞె ఙ్ఞే ఙ్ఞై ఙ్ఞొ ఙ్ఞో ఙ్ఞౌ ఙ్ఞం ఙ్ఞః

ఇ) 1) కట్ట 2) తొట్ట 3) బుట్ట

ఈ) 1) ఊడల మట్టిచెట్టు

2) బట్టె పాలు ఇచ్చును

3) గుట్టం గడ్డి తినును

ఉ) గుట్టం

## పేజీ నెం. 62

అ) ఎ) 1) తపస్సు 2) సరస్సు 3) వయస్సు

4) చందస్సు 5) ఉషస్సు

బి) 1) కళ్ళు 2) నీళ్ళు 3) గోళ్ళు

4) జోళ్ళు 5) ముళ్ళు

ఆ) 1) తొట్టి 2) కళ్ళజోడు 3) భక్షించడం

4) మిస్సమ్మ

ఇ)

| (ఎ) | (బి) | |
|---|---|---|
| కస్సు | సినిమా | - కస్సు బుస్సు |
| మంచి | బుస్సు | - మంచి మనస్సు |
| మిస్సమ్మ | మనస్సు | - మిస్సమ్మ సినిమా |
| ముని | ధనస్సు | - ముని తపస్సు |
| శివ | తపస్సు | - శివ ధనస్సు |

ఈ) 1) స్స స్సా స్సి స్సీ స్సు స్సూ స్సృ స్సౄ స్సె స్సే స్సై స్సొ స్సో స్సౌ స్సం స్సః

2) హ్వ హ్వా హ్వి హ్వీ హ్వు హ్వూ హ్వృ హ్వౄ హ్వె హ్వే హ్వై హ్వొ హ్వో హ్వౌ హ్వం హ్వః

3) ళ్ళ ళ్ళా ళ్ళి ళ్ళీ ళ్ళు ళ్ళూ ళ్ళృ ళ్ళౄ ళ్ళె ళ్ళే ళ్ళై ళ్ళొ ళ్ళో ళ్ళౌ ళ్ళం ళ్ళః

4) ట్ట ట్టా ట్టి ట్టీ ట్టు ట్టూ ట్టృ ట్టౄ ట్టె ట్టే ట్టై ట్టొ ట్టో ట్టౌ ట్టం ట్టః

## పేజీ నెం.64

ఆ) 1) జ్యోత్స్న 2) ఇస్త్రీ 3) ఉజ్జ్వల

4) సామర్థ్యం 5) ఈర్ష్య

## పేజీ నెం.65

అ) 1) మధ్యలో, చెట్ల పొదలు 2) స్నేహితులు

3) గుర్తు 4) దర్జీ 5) నిద్ర, ప్రతి

6) శక్తి 7) పద్మం

ఆ) 1) ష్ట 2) స్త్రీ 3) ష్ట

4) స్కృ 5) అస్త్రం

ఇ)

| | (ఎ) | (బి) | | |
|---|---|---|---|---|
| 1) | వ | ర్ష్య | - | వస్త్రం |
| 2) | ఈ | స్త్రం | - | ఈర్ష్య |
| 3) | ఇ | క్ష్యం | - | ఇస్త్రీ |
| 4) | భ | స్త్రం | - | భక్ష్యం |
| 5) | అ | స్త్రీ | - | అస్త్రం |

## పేజీ నెం.72

ఆ)

1) ప్రతిరోజు ఉదయమే పక్షులు అన్ని కలిసి ఆహారానికి బయలుదేరేవి.

2) తల్లి పక్షి ఆహారం తేవడానికి బయటకు వెళుతూ గూటిలోని తమ పిల్లలను బయటికి రాకుండా జాగ్రత్తగా ఉండమని హెచ్చరించేది.

ఇ)

1) మర్రి చెట్టు పైన చిలుకలు, పావురాలు, గోరింకలు, పిచ్చుకలు, పిట్టలు ఇంకా చాలా రకాల పక్షులు నివశిస్తూ ఉండేవి.

2) తల్లి పక్షి తుంటరి పక్షిని ప్రేమగా చేరదీసి కొంతకాలం తరువాత ఎగరడం నేర్పుతారు. అప్పటిదాకా గూటిలో నుంచి బయటికి రావద్దు ప్రమాదం ముంచుకొస్తుంది అని ప్రేమగా చెప్పింది.

3) తల్లి పక్షి బయటికి ఆహారం తేవడానికి వెళ్ళగానే మిగిలిన పక్షులు చెబుతున్నా వినకుండా గూటిలో నుంచి కాలు ముందుకు పెట్టింది. పట్టు తప్పి కింద పడిపోయింది. రెక్కలు విరిగి, కాళ్ళు విరిగి చనిపోయింది.

4) పెద్దల మాట చద్దిమూట.

## పేజీ నెం.73

**ఈ)** 1) ✗ 2) ✓ 3) ✓

4) ✓ 5) ✓

**ఉ)** 1) ఆహారం = తిండి 2) పెద్దలు = వృద్ధులు

**ఊ)** 1) అడవి 2) పక్షి పిల్ల 3) అరవడం

4) ఆహారం 5) రెక్కలు 6) ఉదయము

**ఋ)** గొంగళి పురుగు

## పేజీ నెం.74

**అ)** 1) చెట్టు 2) మరణించడం 3) తిండి

4) అల్లరి 5) చెట్లు ఎక్కువగా ఉండే చోటు, వనం

**ఆ)** 1) ఆకలి 2) పక్షి 3) వర్షాలు

4) తుంటరి 5) విహారం

**ఇ)** 1) తొంగి 2) గోలగోలగా 3) చద్దిమూట

**ఈ)**

| | (ఎ) | (బి) |
|---|---|---|
| 1) | కోకిల | పిల్లలు |
| 2) | రామ | జంతువులు |
| 3) | నెమలి | చిలుకలు |
| 4) | అడవి | ఈకలు |
| 5) | పక్షి | పాట |

# భవిష్య తెలుగు–3

## పేజీ నెం.5

**అ)** రెక్క – నక్క – అక్క – మొక్క – పక్క – తొక్క

**ఆ)** 1) కళ్ళు  2) చెట్టు  3) వైద్యుడు

4) లడ్డులు  5) ఇల్లు

**ఇ)** 1) చెట్టు  2) చెప్పులు  3) అన్న

4) కమ్మ  5) నాన్న  6) చిలక

## పేజీ నెం.6

**అ)**

| (ఎ) | (బి) |
|---|---|
| క | తడక |
| చ | కల |
| త | నగ |
| ద | చదరం |
| న | దండ |

(క – కల, చ – చదరం, త – తడక, ద – దండ, న – నగ)

**ఆ)** 1) క కా కి కీ కు కూ కృ కౄ కె కే కై కొ కో కౌ కం కః

2) చ చా చి చీ చు చూ చృ చౄ చె చే చై చొ చో చౌ చం చః

3) ద దా ది దీ దు దూ దృ దౄ దె దే దై దొ దో దౌ దం దః

4) ర రా రి రీ రు రూ రృ రౄ రె రే రై రొ రో రౌ రం రః

5) మ మా మి మీ ము మూ మృ మౄ మె మే మై మొ మో మౌ మం మః

**ఇ)** 1. ్క = పిక్క, మొక్క

2. ్ప = కప్ప, రెప్ప

3. ్మ = కొమ్మ, అమ్మ

4. ్య = కొయ్యబల్ల, నుయ్యి

## పేజీ నెం.9

అ)

1) చెట్ల వలన ఏమి లభిస్తాయి ?

జ: చెట్ల వలన వర్షాలు కురుస్తాయి. చెట్ల వలన మనకు పండ్లు, పూలు లభిస్తాయి.

2) చెట్ల పైన ఏ పక్షులు నివసిస్తున్నాయి ?

జ: చెట్ల పైన చిలుకలు, పావురాలు, గూళ్ళు కట్టుకుని నివసిస్తున్నాయి.

3) చెట్ల కింద చీమలు ఏమి కట్టాయి ?

జ: చెట్ల కింద చీమలు పుట్టలు కట్టుకున్నాయి.

4) చెక్కతో వేటిని తయారు చేస్తారు ?

జ: చెక్కతో బల్లలు, కుర్చీలు, మంచాలు, తలుపులు తయారుచేస్తారు.

## పేజీ నెం.10

అ)

1) సోమయ్య ఎక్కడ నివసించేవాడు ?

జ: సోమయ్య రంగాపురం అనే ఊరిలో నివసించేవాడు.

2) సోమయ్య ఏ పని చేస్తూ జీవించేవాడు ?

జ: సోమయ్య తనకున్న కొద్దిపాటి పొలాన్ని సాగుచేస్తూ జీవించేవాడు.

3) సోమయ్య భార్య పేరు ఏమిటి ? ఆమె ఎటువంటిది ?

జ: సోమయ్య భార్య పేరు సుగుణ. ఆమె ఎంతో నీతిమంతురాలు.

4) సోమయ్య స్నేహితుడి పేరు ఏమిటి ? అతను ఎటువంటివాడు ?

జ: సోమయ్య స్నేహితుడు వీరయ్య. వీరయ్య మహాబద్ధకస్తుడు. వీరయ్య ఏ పని చేసేవాడు కాదు. సుబ్బరంగా భార్య పెట్టినది తిని స్నేహితులతో విచ్చలవిడిగా తిరిగేవాడు.

5) సోమయ్య పొలాన్ని ఎలా చూసుకునేవాడు ?

జ: సోమయ్య తన పొలంలో ఎరువులు వేయడం, కలుపు మొక్కలు తీసివేయడం మొదలగు పనులు చేస్తూ పొలాన్ని చాలా జాగ్రత్తగా కన్న బిడ్డలాగా చూసుకునేవాడు.

6) ఊరిలోని జనం సోమయ్యని ఏమని పొగిడారు ?

జ: ఊరిలోని జనం సోమయ్య చేసిన సహాయానికి, అతని మంచితనానికి చాలా ఆనందించారు. నీలాంటివారు ఊరికి ఒక్కరైనా ఉండాలి. నీవు ఉత్తమ పురుషుడివి అని అన్నాడు.

**ఆ) సొంత మాటలలో వ్రాయండి.**

1) మీకు తెలిసిన ఒక మంచి మనిషిని గురించి నాలుగు వాక్యాలు వ్రాయండి?

జ: మా తరగతిలో గోపి అనే ఒక అబ్బాయి ఉన్నాడు. అతను చాలా మంచివాడు. చదువు బాగా చదివేవాడు. తరగతిలో మొదటి స్థానం తెచ్చుకునేవాడు. అంతేకాకుండా ఎవరికైనా తరగతిలో చదవడం రాకపోతే నేర్పించేవాడు. అందరికి సహాయకారిగా ఉంటాడు.

2) పాఠ్య సారాంశాన్ని వ్రాయండి ?

జ: రంగాపురంలో సోమయ్య అనే రైతు అతని భార్య పిల్లలతో ఆనందంగా జీవించేవాడు. పొలాన్ని కన్నబిడ్డలా చూసుకునేవాడు. ఊరిలోని వారికి సహాయకారిగా ఉండేవాడు. సోమయ్య స్నేహితుడు వీరయ్య మహాబద్ధకస్తుడు. భార్య సంపాదనతో బ్రతికేవాడు. దీనివలన వీరయ్య కుటుంబం చితికిపోయింది. సోమయ్య పండిన పంటను సమయానికి కోత కోసి నిల్వ చేసుకునేవాడు.

ఆ ఏడాది తుఫాను రావడంతో అందరి పంట కొట్టుకుపోయింది. ఊరిలోని ప్రజలందరు చాలా బాధలు పడ్డారు. అది తెలుసుకున్న సోమయ్య తన పొలంలో పండిన పంటను బండికి ఎక్కించి ఊరిలోని ప్రజలందరికి తన ధాన్యాన్ని పంచాడు. ఊరిలోని వారందరూ ఆనందంతో నీలాంటి వారు ఊరికి ఒక్కరైనా ఉండాలి. నీవు ఉత్తమ పురుషుడివి అని పొగిడారు.

3) నీవు ఇతరులకి చేసిన సహాయాన్ని గురించి సొంత మాటలలో వ్రాయండి ?

జ: నేను ఒక చిన్న సాయం చేసాను. ఒక రోజు బడికి వెళుతున్నప్పుడు దారిలో ఒక పెద్దాయన పడిపోయి ఉన్నాడు. నేను, నా స్నేహితుడు కలిసి ఆ పెద్దాయనను లేపి కూర్చోబెట్టాను. నా దగ్గర నుంచి మంచి నీళ్ళ బాటిల్ తీసి కొంత నీరు తాగించాము. నా బాక్స్‌లో ఉన్న చపాతీలు తినడానికి ఇచ్చాను. పెద్దాయన కొంతసేపు సేదతీరిన తరువాత మేము బడికి బయలుదేరాము.

4) "రైతు" చిత్రాన్ని గీసి రెండు వాక్యాలు వ్రాయండి.

జ: రైతు దేశానికి వెన్నెముక. రైతు లేనిదే మనం లేము. మనం తినే ప్రతీ ఆహార పదార్థంలోను రైతు కష్టం కనపడుతుంది.

**III.** 1. మా ఊరిలో వీరయ్య అనే ఊరి పెద్ద ఉన్నాడు. అయనకి భార్య, బిడ్డలు ఎవ్వరు లేరు. ఆయన తన ఆస్తిని, పొలాలన్ని ప్రజల సహాయానికి వినియోగించారు. ఆయనను ప్రజలందరూ మహాపురుషుడని కొనియాడతారు.

## పేజీ నెం. 11

**భాషాంశాలు**

**ఆ)** 1) బాధలు 2) పొలం 3) చాకలి
4) అన్నదానం 5) ఎరువులు

**ఇ) జతపరుచుము.**

| | | | | |
|---|---|---|---|---|
| 1) రైతు | వైద్యశాల | - | రైతు పొలము |
| 2) వైద్యుడు | పాఠశాల | - | వైద్యుడు వైద్యశాల |
| 3) టీచరు | పొలము | - | టీచరు విద్యార్థులు |
| 4) తరగతి | సుద్దముక్క | - | తరగతి పాఠశాల |
| 4) నల్లబల్ల | విద్యార్థులు | - | నల్లబల్ల సుద్దముక్క |

## పేజీ నెం. 12

**ఉ)** 1) కళ్ళగంతలు 2) అక్షరాలు 3) జోడు గుర్రాలు
4) బడిబాట 5) కళ్ళజోడు

## పేజీ నెం. 13

**ఆ)** 1) రాళ్ళు 2) దేశములు 3) పందెములు
4) నాటకాలు 5) వ్యాపారాలు 6) వృత్తులు

## పేజీ నెం.14

**అ)** 1) సోమయ్య 2) బద్ధకం 3) లక్ష్మమ్మ
4) ఆర్థికంగా 5) ఉత్తమ పురుషుడు, సోమయ్య

**ఆ) అర్థాలు**

1) పొలం 2) వాన 3) కాలం
4) వార్షికం 2) ప్రజలు

**ఇ) పదాలు సరిచేసి వ్రాయండి**

1) పొలం 2) జనం 3) భార్య
4) స్నేహితుడు 5) సోమయ్య 6) వీరయ్య
7) నెమ్మదస్తురాలు 8) కష్టాలు 9) లక్ష్మమ్మ 10) రంగాపురం

## పేజీ నెం.18

## I. అవగాహన

**అ) ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

1) స్నేహితుల పేర్లు ఏమిటి ?

జ: స్నేహితుల పేర్లు రాము, సోము

2) కథలోని నీతి ఏమిటి ?

జ: కథలోని నీతి చెప్పుడు మాటలు వినకూడదు.

3) "స్నేహితుడు" వ్యతిరేక పదం వ్రాయండి?

జ: స్నేహితుడు వ్యతిరేక పదం శత్రువు.

4) కథకి పేరు పెట్టండి ?

జ: కథకి పేరు "స్నేహబంధం"

5) ఈ కథలో చివరికి ఏమి జరిగింది ?

జ: చెప్పుడు మాటలు వినడం వల్ల రాము, సోముల మధ్య స్నేహం విడిపోయింది.

## పేజీ నెం.19

## II. స్వీయ రచన

**అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) మగధ సామ్రాజ్యానికి రాజధాని ఏది?

జ: మగధ సామ్రాజ్యానికి రాజధాని "పాటలీపుత్ర"

2) మగధ సామ్రాజ్యాన్ని పరిపాలిస్తున్న రాజు ఎవరు?

జ: మగధ సామ్రాజ్యాన్ని అమరశక్తి అనే రాజు పరిపాలిస్తున్నాడు.

3) నక్క ఎటువంటిది?

జ: నక్క "జిత్తులమారి" ఇతరులను మోసం చేయాలని అనుకుంటుంది.

4) అమరశక్తి మహారాజు కుమారుల పేర్లు ఏమిటి?

జ: అమరశక్తి మహారాజుకు ముగ్గురు కుమారులు. వారు బహుశక్తి, ఉగ్రశక్తి మరియు అనంతశక్తి.

5) నక్క ఎలా చనిపోయింది ?

జ: నక్క దురాశ కలిగినది. బాణానికి ఉన్న మాంసాన్ని తిని సరిపెట్టుకుందామనుకుంది. వింటికి ఉన్న బాణాన్ని లాగడంతో బాణం వేగంగా వచ్చి నక్క గుండెలకి గుచ్చుకుని మరణించింది.

## III. సృజనాత్మకత

**1) పాఠంలోని కథను సొంత మాటలలో వ్రాయండి.**

జ: మగధ సామ్రాజ్యాన్ని అమరశక్తి అనే రాజు పరిపాలిస్తూ ఉండేవాడు. ఆయనకి ముగ్గురు కుమారులు. వారికి విద్య సరిగ్గా అబ్బలేదు. ఆ సమస్య రాజుగారిని ఎప్పుడు బాధపెట్టేది.

కొంత కాలానికి విష్ణుశర్మ అనే గురువు గారి ఆశ్రమంలో గురువుగారిని ఒప్పించి పిల్లలు ముగ్గురుని ఆశ్రమంలో విడిచి తిరిగి రాజధానికి చేరాడు.

విష్ణు శర్మ రాజుగారి కుమారులైన బహుశక్తి, ఉగ్రశక్తి, అనంతశక్తిలకు పంచతంత్ర కథలను బోధించసాగెను. వాటి ద్వారా దురాశ పనికిరాదని, దురాశ వల్ల ఒక నక్క తన ప్రాణం ఎలా పోగొట్టుకుందో వివరించాడు. లభించిన దానితో తృప్తి చెందాలని అతిగా ఆశ పడకూడదని విష్ణు శర్మ రాజు గారి కుమారులకి బోధించాడు. ఉన్నదానితో తృప్తి చెందాలి ఇతరులది అతిగా ఆశించకూడదు అని పిల్లలకి గురువు గారు తెలిపారు.

### పేజీ నెం.20

## IV. భాషాంశాలు

**ఇ)** 1) శక్తి : భీముడు బహుశక్తిమంతుడు.

2) విద్య : గోపి బహుళ విద్యలలో ఆరితేరినాడు.

3) అడవి : వన్యమృగాలు అడవులలో నివసిస్తాయి.

4) ప్రథమ : గోపి పరీక్షలో ప్రథమ స్థానం సంపాదించాడు.

### పేజీ నెం.22

| | | | |
|---|---|---|---|
| **అ)** | 1) జింక | 2) తృప్తి | 3) సంధించి |
| | 4) బాణం | 5) ఆనందం | 6) ఆహారం |
| **ఆ)** | 1) మెడ | 2) మిత్రుడు | 3) తెలివితక్కువవాడు |
| | 4) ఎక్కువ ఆశ | 5) సంతోషం | 6) పుత్రులు |
| **ఇ)** | 1) బాణంకి | 2) దుఃఖాని | 3) జిత్తులమారి |
| | 4) పాటలీపుత్ర | 5) ముగ్గురు | |

**ఈ)** 1) నక్క జిత్తులమారి. దానికి ఆశ ఎక్కువ. ఎదుటివారి ఆహారానికి ఆశ పడుతుంది. అడవిలో పులి గాని, సింహం గాని వేటాడి తినగా మిగిలిన దానిని తింటుంది. తాను వేటాడి జంతువులను చంపి తినదు. ఇతరుల ఆహారానికి ఇష్టపడుతుంది. అందుకే నక్క అంటే నాకు అస్సలు ఇష్టం లేదు.

## పేజీ నెం.27

**I. అవగాహన - అభ్యాసం**

**అ) ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

1) ఆరోగ్యంగా ఉండాలంటే ఏమి చేయాలి ?

జ: ఆరోగ్యంగా ఉండాలంటే ఆటలు ఆడాలి.

2) తరగతిలో టీచరు పిల్లలకి ఏ విషయం గురించి వివరించింది?

జ: తరగతిలో టీచరు పిల్లలందరికి ఆటల వల్ల వచ్చే లాభాలు వివరించింది.

3) ఆశోక్ తరగతిలో మొదటి స్థానం రావడానికి కారణం ఏమిటి?

జ: అశోక్ ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండి బాగా చదివి తరగతిలో మొదటి స్థానం తెచ్చుకున్నాడు.

4) అశోక్ ఇంటి బయట ఏ ఆటలు ఆడేవాడు ?

జ: అశోక్ ఇంటి బయట పరుగు పందాలు, క్రికెట్, కోతికొమ్మచ్చి లాంటి ఆటలు ఆడేవాడు.

## పేజీ నెం.28

**II. స్వీయ రచన**

**ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) సీజన్స్ 5లో రాహుల్ చౌదరి ఎన్ని పాయింట్స్ సాధించారు ?

జ: సీజన్స్ 5లో మొత్తం 710 పాయింట్లు సాధించాడు.

2) భారత కబడ్డీ ఆట ఏ సంవత్సరంలో స్థాపించబడినది ?

జ: భారత కబడ్డీ ఆట 1950 సంవత్సరంలో స్థాపించబడినది.

3) తెలంగాణ జాతీయ క్రీడ పేరు ఏమిటి ?

జ: తెలంగాణ జాతీయ క్రీడగా కబడ్డీ ఆట పేరు పొందింది.

4) రాహుల్ చౌదరి ఏ సంవత్సరంలో, ఎక్కడ జన్మించారు ?

జ: రాహుల్ చౌదరి 1993వ సంవత్సరం జూన్ 16న, ఉత్తరప్రదేశ్‌లో జన్మించారు.

5) ఆటలు ఆడడం వల్ల ఏమి లభిస్తుంది?

జ: ఆటలు ఆడడం వల్ల ఆనందం, ఆరోగ్యం లభిస్తుంది.

**III. సృజనాత్మకత**

**1) కబడ్డీ ఆటను వివరించండి ?**

జ: కబడ్డీ ఆట స్పర్ధాగత జట్టు ఆట. ఈ ఆటలో రెండు జట్లలోను ఆటగాళ్ళు ఉంటారు. ఈ ఆటలో కోర్టులోని ప్రత్యర్థి జట్టు కబడ్డీ, కబడ్డీ అంటూ కూత పెడుతూ ఎవరినైనా తాకాలి.

మనం కూత పెడుతుండగా ప్రత్యర్థి జట్టులోని క్రీడాకారులు మనని పట్టుకోవడానికి ప్రయత్నిస్తారు. వారిని తప్పించుకొని మన జట్టు దగ్గరికి చేరుకుంటే మనం విజయాన్ని సాధించినట్లు. మనని ఎంత మంది పట్టుకుంటే మనకి అన్ని పాయింట్స్ వస్తాయి. ఈ కబడ్డీ ఆట ప్రపంచవ్యాప్తంగా పేరు గాంచింది.

**2) రాహుల్ చౌదరి గురించి వ్రాయండి?**

జ: రాహుల్ చౌదరి 1993 సంవత్సరం జూన్ 16న ఉత్తరప్రదేశ్‌లో జన్మించారు. రాహుల్ చౌదరికి నలుగురు అన్నదమ్ములు. రాహుల్ చిన్నతనం నుంచి కబడ్డీ ఆట బాగా ఆడేవాడు. కబడ్డీ ఆటపై ఇష్టం వలన చదువును నిర్లక్ష్యం చేసేవాడు. రాహుల్ చౌదరి "స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా" నిర్వహించిన ఒక క్యాంపుకి వెళ్ళి తన ప్రతిభ చూపించి ఎన్నికయ్యాడు. ఉదయకుమార్ వద్ద మెళకువలు నేర్చుకుని నెంబర్ 1 ఆటగాడుగా మారాడు. "ప్రో కబడ్డీ లీగ్" ఇప్పటివరకు జరిగిన 5 సీజన్స్‌లో మొత్తం 710 పాయింట్లు సాధించాడు.

2016లో జరిగిన కబడ్డీ వరల్డ్‌కప్‌లో టీం ఇండియాను గెలిపించడంలో ముఖ్యపాత్రను వహించాడు. రాహుల్ చౌదరి కబడ్డీ ఆటలో ఎన్నో విజయాలు సాధించాడు.

## పేజీ నెం.29

**IV. భాషాంశాలు**

**ఇ) సొంత వాక్యాలు**

1) ఆట : రాముకి కబడ్డీ ఆట ఇంటే చాలా ఇష్టం.

2) పూలు : దేవునికి రాధ పెరటిలోని పూలతో పూజ చేస్తుంది.

**ఈ)**

| (ఎ) | (బి) |
|---|---|
| 1) భారత కబడ్డీ ఆట | 1979 |
| 2) జపాన్‌లో కబడ్డీ ఆట | 1990 |
| 3) చైనాలో కబడ్డీ ఆట | 1993 |
| 4) రాహుల్ చౌదరి జన్మించిన సంవత్సరం | 1950 |

## పేజీ నెం.31

**అ) నామవాచక పదాలు వ్రాయండి.**

1) రాము, గోపి 2) మురళీ, కుక్క 3) గిరిజ, విజయవాడ

4) చందు, పావురం 5) అనుపమ, పలక

**ఆ) సొంత వాక్యాలు వ్రాయండి.**

1) ఆటలు : గీత, వాణి వాకిలిలో ఆటలు ఆడుతున్నారు.

2) చదువు : లలిత చాలా చక్కగా చదువుతుందని, తరగతిలో టీచరు మిగిలిన పిల్లలకి చెప్పారు.

3) నిద్ర : ఆకాంక్ష ఎప్పుడూ నిద్రపోతుందని టీచర్ ఆకాంక్ష వాళ్ళ అమ్మకు చెప్పింది.

4) ఆహారం : మనుషులు, జంతువులు, పక్షులు ఆహారం లేనిదే జీవించలేవు.

**ఇ) ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.**

**1) నామవాచకం అనగానేమి?**

జ: పేర్లను గురించి తెలిపేది నామవాచకము. అది మనుషుల పేర్లు, వస్తువుల పేర్లు, జంతువుల పేర్లు, పక్షుల పేర్లు, ప్రదేశాల పేర్లుగా చెప్పబడును.

**ఈ) పదాలు సరిచేసి వ్రాయండి.**

1) బెంగుళూరు 2) సికింద్రాబాద్ 3) వరంగల్

4) గోపి 5) పుస్తకము

## పేజీ నెం.35

**I. అవగాహన - అభ్యాసం**

**అ) ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

1) అడవిలో ఏ పక్షులు నివసించేవి ?

జ: ఒక అడవిలో గోరింకలు, చిలుకలు, పావురాలు, నెమళ్ళు రకరకాల పక్షులు నివసించేవి.

2) వేటగాడు ఎవరిని పట్టుకోవడానికి పరిగెత్తాడు ?

జ: వేటగాడు లేడిని పట్టుకోవడానికి పరిగెత్తాడు.

3) వేటగాడు ఎందులో పడిపోయాడు ?

జ: ఏనుగుల కోసం తవ్విన గుంటలో వేటగాడు పడిపోయాడు.

4) "అడవి" కి వచనం వ్రాయండి?

జ: అడవి కి వచనం అడవులు.

## పేజీ నెం.36

**II. స్వీయ రచన**

**అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) దొంగల పేర్లు ఏమిటి?

జ: గోపాల్, శంకర్ ఇద్దరూ దొంగలు.

2) పల్లెటూరి నుంచి వచ్చిన అమాయకుడు ఎవరు ?

జ: పల్లెటూరి నుంచి కృష్ణయ్య అనే అమాయకుడు వచ్చాడు.

3) దొంగలు ఏ ఊరిలో నివసించేవారు ?

జ: దొంగలు బాగ్దాదు పట్టణంలో నివసించేవారు.

4) దొంగలు చివరికి దోచుకున్న సొమ్మును ఏమి చేసారు?

జ: దొంగలు చివరికి తాము దోచుకున్న సొమ్మును బావిలో పడవేసారు.

5) కృష్ణయ్య ఎక్కడ కూర్చుని రొట్టెలు తినసాగాడు ?

జ: బావి లోపల మెట్ల మీద కూర్చుని కృష్ణయ్య రొట్టెలు తినసాగాడు.

## III. సృజనాత్మకత

### 1) కథని సొంత మాటలలో వ్రాయండి.

జ: బాగ్దాద్ పట్టణంలో శంకర్, గోపాల్ అనే ఇద్దరు దొంగలు నివసిస్తూ ఉండేవారు. వారిరువురు పల్లె నుంచి పనిమీద పట్టణానికి వచ్చిన అమాయకులను బెదిరించి సొమ్ము దోచుకునేవారు. ఒక రోజు కృష్ణయ్య అనే ఒక అమాయకుడు పల్లెటూరి నుంచి చద్దిమూట తీసుకుని పని మీద పట్టణానికి బయలుదేరాడు. పని ముగించుకుని సాయంత్రానికి ఊరు చేరాలని అనుకుని తాను తెచ్చుకున్న రొట్టెలను బావి దగ్గర చేరి తినసాగాడు. ఊరిలో దొంగల భయం ఎక్కువగా ఉన్నదని తెలుసుకుని బావి లోపలికి మెట్ల ద్వారా వెళ్ళి కూర్చుని రొట్టెలు తినసాగాడు. ఇంతలో బావి పైనుంచి నీకు ఇది, నాకు ఇది అని మాటలు వినపడ్డాయి. బావి లోపల ఉన్న కృష్ణయ్య దొంగలు బావిపై నుంచి తాను తెచ్చుకున్న సామానును లెక్కలు వేస్తున్నారని అనుకుని మరి నాకేవిరా? అని గట్టిగా అరిచాడు. ఆ అరుపులు విన్న దొంగలు బావిలోనుండి దయ్యం అరుస్తోందని భయంతో దోచుకున్న బంగారం, నగలు అన్ని బావిలో పడేసి పారిపోయారు. బావిలో ఉన్న కృష్ణయ్య నగలు, డబ్బుని చూసి కొంతసేపటి దాకా వేచి చూసి ఎవ్వరూ రాకపోవడంతో ఆనందంగా ఆ డబ్బు, నగలను తీసుకుని ఇంటికి బయలుదేరాడు.

### 3) "పల్లెటూరు" చిత్రాన్ని గీసి ఐదు వాక్యాలు వ్రాయండి.

జ: 1) పల్లెటూర్లు పట్టుకొమ్మలు

2) పల్లెటూర్లు లేకపోతే పొలాలు ఉండవు, పంటలు ఉండవు.

3) పల్లెటూర్లలో ప్రజలు అమాయకంగా ఉంటారు.

4) ప్రకృతి అందాలు చాలా బాగుంటాయి.

5) పల్లెటూర్లలో పెంకుటిళ్లు, పొలాలు, గుడులు, రచ్చబండలు ఉంటాయి.

## పేజీ నెం.37

**IV. భాషాంశాలు**

**ఈ) ఖాళీలు పూరించండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) | శంకర్, గోపాల్ | 2) | కృష్ణయ్య | 3) | బావి |
| 4) | అదృష్టం | 5) | ఊరు | | |

## పేజీ నెం.38

**ఉ) పదాలు సరిచేసి వ్రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) | ధనం | 2) | బంగారం | 3) | బిగ్గరగా |
| 4) | నగలు | 5) | పట్టణం | | |

**ఊ) నామవాచకాలు గుర్తించండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) | గోపి, రవి | 2) | రాధ, పిల్లి | 3) | లత, జలజ |

## పేజీ నెం.40

**అ) సర్వనామాలను గుర్తించండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) | వాళ్ళందరు | 2) | ఆమె | 3) | వాడిని |
| 4) | వాళ్ళు | 5) | వారందరికి | | |

**ఆ) పదాలు సరిచేసి వ్రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) | రొట్టెలు | 2) | లెక్కలు | 3) | నగలు |
| 4) | పట్టణం | 5) | ప్రశాంతం | 6) | ప్రజలు |
| 7) | సాయంత్రానికి | 8) | శబ్దం | 9) | అరవడం |

**ఇ) అర్థాలు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) | దొంగిలించడం | 2) | సమభాగం | 3) | శబ్దం |
| 4) | అరుగు | 5) | డబ్బు | | |

## పేజీ నెం.44

**I. అవగాహన**

**అ) నామవాచకాలు**

1) గోపి 2) రాము 3) రవి

4) సీత 5) గీత 6) పండ్లతోట

7) జామ చెట్టు 8) మామిడి చెట్టు 9) సపోటా చెట్టు 10) అమ్మ

## పేజీ నెం.45

**II. స్వీయ రచన**

**అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) మృకండుడు అనే ఋషి యొక్క భార్య పేరు ఏమిటి ?

జ: మృకండుడు అనే ఋషి యొక్క భార్య పేరు మరుద్వతి.

2) మృకండుడు పుత్ర సంతానం కోసం ఏమి చేశాడు?

జ: మృకండుడు పుత్ర సంతానం కోసం ఘోర తపస్సుని చేశాడు.

3) మహాశివుడు ఎటువంటి సంతానం కలుగుతుందని చెప్పాడు ?

జ: మహాశివుడు ప్రసన్నుడై దీర్ఘాయువైన వంద మంది మూర్ఖులైన కుమారులు కాని లేదా అల్పాయుష్కుడైన పదహారేళ్ళు మాత్రమే జీవించే సంతానం కాని కలుగుతుందని చెప్పాడు.

4) యమధర్మరాజు యమపాశం ఎవరి మీద ప్రయోగించాడు ?

జ: యమధర్మరాజు యమపాశం మార్కండేయునిపై ప్రయోగించాడు.

5) శివుడు మార్కండేయుడికి ఏ వరం ప్రసాదించాడు ?

జ: శివుడు మార్కండేయుడికి శాశ్వతంగా జీవించే వరాన్ని ప్రసాదించాడు.

**III. సృజనాత్మకత**

**1) పాఠం యొక్క సారాంశాన్ని వ్రాయండి.**

జ: మృకండుడు అనే ఋషి ఒక ఆశ్రమంలో అతని భార్య మరుద్వతితో కలిసి జీవించేవాడు. వారికి సంతానం లేదు. సంతానం కోసం మృకండుడు శివుని కటాక్షానికై తపస్సుని చేసెను. మృకండుడి తపస్సుకి మెచ్చి శివుడు దర్శనమిచ్చి వరం కోరుకోమనెను. మృకండుడు తనకు పుత్ర సంతానం కావలెనని కోరుకొనెను. శివుడు మృకండునితో, నీకు దీర్ఘాయువులైన వంద మంది మూర్ఖులైన కుమారులు కావలెనా లేక అల్పాయుష్కుడైన పదహారు సంవత్సరాలు మాత్రమే జీవించే తెలివైన కుమారుడు కావలెనా కోరుకోమనెను. మృకండుడు అల్పాయుష్కుడైన కుమారుడు కావలెనని కోరుకొనెను. వరం ప్రసాదించి శివుడు అంతర్ధానమైనాడు.

కొంతకాలం గడిచిన తర్వాత మృకండుడి కుమారుడు మార్కండేయుడు తండ్రి బాధని గమనించి కారణం తెలుసుకున్నాడు. చింతించవలదని తండ్రికి తెలిపి పూర్ణాయువు కొరకు తపస్సుని చేయసాగెను. మార్కండేయుడి తపస్సుకి మెచ్చి శివుడు ప్రత్యక్షమై వరం కోరుకోమనెను. మార్కండేయుడు తనకు పూర్ణాయువు కావలెనని కోరుకొనెను. ఇంతలో యమధర్మరాజు ప్రవేశించి యమపాశం మార్కండేయునిపై విసిరెను. మార్కండేయుడు ప్రాణభయంతో శివలింగాన్ని గట్టిగా పట్టుకొనెను. అంతట శివుడు ప్రత్యక్షమై, యమధర్మరాజుతో మార్కండేయుడు శాశ్వతంగా జీవిస్తాడని తెలిపెను. బాలుడిని యమపాశం నుంచి రక్షించి అంతర్ధానమయ్యెను. మార్కండేయుడు ఆనందంగా తల్లిదండ్రులని చేరి సంతోషంగా చిరకాలం జీవించెను.

3) ఋషి నూరుగురు కుమారులను ఎందుకు వద్దని అన్నాడు ?

జ: ఋషి బుద్ధిమాంధ్యులైన నూరుగురు కుమారులు వంశానికి మంచి పేరు తేరని భావించి వద్దని అన్నాడు.

## పేజీ నెం.46

**IV. భాషాంశాలు**

**ఇ) సొంత వాక్యాలు**

1) తపస్సు : మృకండుడు పరమశివునికై ఘోర తపస్సు చేసెను.

2) వరం : భగవంతుడు భక్తులకి వరాలని ఇస్తాడు.

3) ఆశ్రమం : మునులు ఆశ్రమంలో ఉంటారు.

**ఈ) ఖాళీలు పూరించండి.**

1) పాట 2) జామపండు 3) నాట్యం

## పేజీ నెం.47

**ఉ)**

| | (ఎ) | (బి) |
|---|---|---|
| 1) | వర్షం | తపస్సు |
| 2) | కోకిల | గొడుగు |
| 3) | ముని | పాట |
| 4) | రాముని | జడ |
| 5) | సీత | బాణం |

**ఊ) పదాలు వ్రాయండి.**

1) గొడుగు 2) కోడిగుడ్డు 3) గొలుసు

4) శనగపంట 5) సుగుణ 6) లడ్డు

7) శని 8) వల 9) పంజరం

10) వంట 11) రంపం 12) గుడ్డు

13) గునపం 14) నటన

## పేజీ నెం.49

**అ) వచనాలు**

1) బాలురు 2) భక్తులు 3) కాలాలు

4) భాగ్యాలు 5) ఋషులు 6) రత్నాలు

**ఆ) వ్యతిరేక పదాలు**

1) అనాభివృద్ధి (అభివృద్ధి చెందకపోవడం - వెనకబడడం)

2) విషాదం

3) పరోక్షం

4) అశాశ్వతం

5) అల్పాయువు

6) ముసలితనం (లేక) వృద్ధాప్యం

**ఇ) ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

1) "భక్తితో దేనినయినా సాధించవచ్చు" దీనిపై మీ అభిప్రాయాన్ని వ్రాయండి?

జ: ఎన్ని రకాల కష్టాలు అనుభవించినా ప్రహ్లాదుడు భగవంతుని అనుగ్రహం వల్ల అతనికి ఆ బాధలు ఏవి తెలియలేదు. కనుక భక్తిని మించినది ఏది లేదని నా అభిప్రాయం.

## పేజీ నెం.55

### అ) మిత్రురాలికి లేఖ

హైదరాబాద్

తేది. 20–11–2025

ప్రియమైన మిత్రురాలికి,

నేను ఇక్కడ క్షేమంగా ఉన్నాను. నీవు కూడా క్షేమంగా ఉన్నావని అనుకుంటున్నాను. మాకు వచ్చే నెల నుంచి పరీక్షలు మొదలు పెడుతున్నారు. నేను బాగానే చదువుతున్నాను. గణితంలో కొన్ని లెక్కలు అర్థం కావడం లేదని నాన్నతో అన్నాను. నాన్న నాకు లెక్కలు బాగా రావడం కోసం ఒక ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేశారు. ఆయన చాలా బాగా చెబుతున్నారు. మాస్టారు నేను లెక్కలు బాగా చేస్తున్నానని ఈసారి 90% వస్తుందని నాన్నగారితో అన్నారు. నాకు చాలా సంతోషంగా అనిపించింది.

మీకు పరీక్షలు ఎప్పుడు మొదలవుతాయి. నీవెలా చదువుతున్నావు. బాగ చదువుతున్నావని అనుకుంటున్నాను. జవాబు వ్రాయి.

మీ అమ్మ నాన్నలకి నా నమస్కారములు.

ఇట్లు

నీ మిత్రురాలు

శ్రీలత

చిరునామా :

కె.వెన్నెల

ఇం.నెం. 70/4బి, ద్వారకానగర్,

విశాఖపట్టణం–530013

## పేజీ నెం.59

## II. స్వీయ రచన

1) మాతంగిని హజ్రా ఏ కుటుంబములో జన్మించారు ?

జ: మాతంగిని హజ్రా పేద రైతు కుటుంబములో జన్మించారు.

2) మాతంగిని హజ్రా భర్త పేరు ఏమిటి ?

జ: మాతంగిని హజ్రా భర్త పేరు త్రిలోచన హజ్రా

3) మాతంగిని హజ్రాకి ఏ వయస్సులో వివాహం జరిగింది?

జ: మాతంగిని హజ్రాకి 12 సంవత్సరాల వయస్సులో వివాహం జరిగింది.

4) మాతంగిని హజ్రా ఎలా మరణించింది ?

జ: మాతంగిని హజ్రా ఉద్యమంలో పాల్గొని నాయకత్వం వహించి బ్రిటీష్ వారికి ఎదురు తిరిగిన కారణంగా బ్రిటీష్‌వారు మాతంగిని హజ్రాని మూడు సార్లు వరుస తూటాలతో కాల్చి చంపారు. ప్రాణం వదిలినా మాతంగిని హజ్రా జెండాను మాత్రం వదలలేదు. ఆమె వీరగాథ ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

5) క్విట్ ఇండియా ఉద్యమంలో మాతంగిని హజ్రా పాత్రను వివరించండి ?

జ: క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా ఎందరో సభ్యులు వివిధ పోలీస్ స్టేషన్‌లను మరియు ప్రభుత్వ కార్యాలయాలను స్వాధీనం చేసుకోవాలనుకున్నారు. అటువంటి పరిస్థితులలో మాతంగిని హజ్రా తమ్లుక్ పోలీస్ స్టేషన్‌ను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారు. పోలీసులు ఊరేగింపును రద్దు చేయాలని ఆదేశించారు. ఆమె ఒప్పుకోలేదు. ఉద్యమకారులని విడిచి తాను త్రివర్ణ పతాకంతో ముందుకి సాగింది. బ్రిటీష్ వారు కాల్పులు ప్రారంభించారు. గాయాలు ఉన్నప్పటికి ఆమె కవాతు కొనసాగించింది. మాతంగినిని బ్రిటీష్ వారు పదే పదే కాల్చి చంపారు.

ప్రాణం వదిలినా మాతంగిని హజ్రా జెండాను మాత్రం విడువలేదు. ఆమె వీరగాథ ఎందరికో స్ఫూర్తిదాయకమైనది.

## IV. భాషాంశాలు

### అ) ఖాళీలు

1) పదే పదే
2) స్వచ్ఛంద, త్రివర్ణ
3) మాతంగిని
4) గాంధేయవాదిగా
5) 1930

## పేజీ నెం.60

### ఆ) సొంత వాక్యాలు

1) దేశ నాయకులు : దేశ నాయకులు దేశం కోసం ప్రాణం అర్పిస్తారు.

2) స్వాతంత్ర్య సమరయోధులు : ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను దేశ స్వాతంత్ర్యం కోసం అర్పించారు.

3) ఉద్యమకారులు : క్విట్ ఇండియా ఉద్యమంలో ఎందరో ఉద్యమకారులు పాల్గొన్నారు.

### ఈ) జతపరచుము (రాజధానులు)

| | | |
|---|---|---|
| 1) | ఆంధ్రప్రదేశ్ | జైపూర్ |
| 2) | హర్యానా | హైదరాబాద్ |
| 3) | కర్నాటక | పాట్నా |
| 4) | రాజస్థాన్ | అమరావతి |
| 5) | బీహార్ | చండీగఢ్ |
| 6) | తెలంగాణ | బెంగుళూరు |

## పేజీ నెం.62

### ఆ) సొంత వాక్యాలు

1) పోలీస్ స్టేషన్ : దొంగలను పోలీస్ స్టేషన్‌లో ఉన్న జైలులో ఉంచుతారు.

2) జైలు జీవితం : గాంధీ గారు స్వాతంత్ర్య పోరాటంలో జైలు జీవితాన్ని అనుభవించారు.

3) ఉద్యమం : ఉద్యమం ఊపిరిగా నిలిచిన ఎందరో దేశ నాయకుల శ్రమకి ఫలితంగా మన దేశానికి లభించింది.

### ఆ) పదాలు వ్రాయండి.

1) సీతారామరాజు
2) పొట్టి శ్రీరాములు
3) నేతాజీ
4) సుభాష్ చంద్రబోస్
5) ఇందిరాగాంధీ

**ఇ) ఈ క్రింది ప్రశ్నకు జవాబులు వ్రాయండి.**

1) నీకు నచ్చిన స్వాతంత్ర్య సమరయోధులు గూర్చి వ్రాయండి ?

జ: స్వాతంత్ర్య సమరయోధుడు జాతిపిత మహాత్మాగాంధీ గారంటే నాకు చాలా ఇష్టం. ఈయన 1869 అక్టోబర్ 2న పోర్‌బందర్‌లో జన్మించారు. ఈయన తండ్రి కరమ్‌చంద్ గాంధీ తల్లి పుతలీబాయి. గాంధీ గారి 13వ ఏట కస్తూరిబాయితో వివాహం జరిగింది. 1948 సంవత్సరంలో ఆంగ్లేయుల పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. సత్యము, అహింసలను ఆయుధాలుగా చేసుకుని విజయం సాధించారు. గాంధీ గారు తన 78వ సంవత్సరం 1948 జనవరి 30న స్వర్గస్తులైనారు. గాంధీ గారు భారతదేశానికి చేసిన సేవ అపారమైనది. గాంధీ గారు చిరస్మరణీయులైనారు.

## పేజీ నెం.66

**I. అవగాహన**

**అ) ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

1) గోపి ఇంటి వెనుక ఏమి ఉంది ?

జ: గోపి ఇంటి వెనుక పూలతోట ఉన్నది.

2) గోపి స్నేహితుల పేర్లు ఏమిటి ?

జ: గోపికి గిరిజ, రమ, చిట్టి, వేణు అనే నలుగురు స్నేహితులు ఉన్నారు.

3) తోటలోని పూల చెట్ల పేర్లు ఏమిటి ?

జ: తోటలో రకరకాల చెట్లతో బాటు మల్లె చెట్టు, మందారం చెట్లు, గులాబి చెట్లు కూడా ఉన్నాయి.

4) తోటలోని పండ్ల చెట్ల పేర్లు వ్రాయండి ?

జ: తోటలో రకరకాల పూల చెట్లతో పాటు పండ్ల చెట్లు, మామిడి చెట్టు, జామ చెట్టు, సపోటా చెట్లు కూడా ఉన్నాయి.

**II. స్వీయ రచన**

**అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) "వృక్షో రక్షతి రక్షితః" అంటే అర్థం ఏమిటి ?

జ: వృక్షో రక్షతి రక్షితః" అంటే చెట్లను నీవు రక్షిస్తే చెట్లు నిన్ను రక్షిస్తాయని అర్థం.

2) చెట్ల వలన మనకి ఏమి లభిస్తుంది ?

జ: చెట్ల వలన మనకి ప్రాణవాయువు లభిస్తుంది. అంతేకాకుండా చెట్ల వలన పూలు, పండ్లు, లభిస్తాయి. బాటసారులకి నీడ లభిస్తుంది. అంతేకాకుండా చెట్లను ఉపయోగించి మందులు కూడా తయారుచేస్తారు. అందువల్ల మనకి చెట్లు ఎంతో అవసరం.

3) అడవులను నిర్మూలించడం వల్ల ఏమి జరుగుతుంది ?

జ: అడవులు నిర్మూలిస్తే మనకి ప్రాణవాయువు కూడా లభించదు. ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి. అడవులను నిర్మూలిస్తే అక్కడ నివసించే జంతువులకి నివాసం దొరకదు. కాలుష్యం పెరిగిపోతుంది. కొత్త కొత్త జబ్బులు కూడా వస్తాయి. అడవులలో ఉండే చెట్ల వలన మనకి వర్షాలు కురుస్తాయి. వర్షాలు కురవకపోతే పంటలు పండవు. తాగడానికి నీళ్ళు దొరకవు. జీవరాశులకు ఆశ్రయం లేక చనిపోతాయి.

అందువలన చెట్లను మనం రక్షిస్తే అవి మనలను రక్షిస్తాయి.

## పేజీ నెం.67

## IV. భాషాంశాలు

### ఇ) జతపరచుము

| | | |
|---|---|---|
| 1) | ఎండ | నక్షత్రాలు |
| 2) | మబ్బులు | వేడి |
| 3) | చంద్రుడు | వాన |
| 4) | ఆకాశం | చీకటి |
| 5) | రాత్రి | వెన్నెల |

### ఆ) సొంత వాక్యాలు

1) సీతాకోకచిలుకలు : పూల మీద వాలిన సీతాకోకచిలుకలు చూడచక్కగా ఉన్నాయి.

2) ఇంద్రధనస్సు : ఇంద్రధనస్సులో ఏడు రంగులు ఉంటాయి.

3) సెలవులు : రాము సెలవులలో వాళ్ళ అమ్మమ్మ గారింటికి వెళ్ళాడు.

4) పూలు : గీత పూలమాలను కట్టి దేవునికి వేసింది.

## పేజీ నెం.69

### అ) వచనాలు

1) చెట్టు – చెట్లు
2) సమస్య – సమస్యలు
3) మొక్క – మొక్కలు
4) మానవుడు – మానవులు
5) నగరం – నగరాలు
6) అడవి – అడవులు

**ఆ) జతపరచుము**

| | | |
|---|---|---|
| 1) | గులాబి | పండ్లు |
| 2) | మర్రి | మొక్క |
| 3) | అరటి | చెట్టు |
| 4) | ద్రాక్ష | గెల |
| 5) | నేరేడు | గుత్తి |

**ఆ) సొంత వాక్యాలు**

1) గాలి : మల్లెపూల చెట్టు నుంచి వీచే గాలి చాలా మధురంగా ఉంది.

2) నీరు : నీరుని వృధా చేయరాదు.

3) ఇల్లు : పల్లెటూరులోని మా ఇల్లు చూడచక్కగా ఉంది.

4) వర్షం : వర్షాలు కురవడం వల్ల పంటలు పండుతాయి.

## పేజీ నెం.72

1) చిత్రం ప్రకృతి గురించి చెబుతోంది.

2) తెల్లని పావురాలు, చిలుకలు ఆకాశంలో వర్షం పడుతుంటే ఎగురుతున్నాయి.

3) చెట్లు గాలికి ఊగుతున్నాయి. పూలు విరబూసి తమ ఆనందాన్ని తెలుపుతున్నాయి.

4) వర్షానికి నీటిలోని చేపలు బయటికి వస్తే తిందామని కొంగ ఎదురుచూస్తు కొలనుని గమనిస్తోంది.

# భవిష్య తెలుగు-4

## పేజీ నెం.5

**I.**

2) దేశానికి ప్రాణాలర్పించిన జవానులను గూర్చి తెలుపుతోంది.

**III. స్వీయ రచన**

**అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) ఈ గేయం దేని గురించి తెలుపుతోంది ?

జ: దేశానికి ప్రాణాలర్పించిన జవానులను గూర్చి తెలుపుతోంది.

2) "సెల్యూట్" ఎవరికి పెట్టాలి ?

జ: దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తులైన వీర జవానులకి సెల్యూట్ పెట్టాలి.

3) జాతి ఎవరిని చూసి గర్విస్తుంది ? వారి పేర్లు రెండు వ్రాయండి ?

జ: కర్కసుల గుండెలను చీల్చి చెండాడి విజయబాటలో నిలిచిన బిడ్డలను చూసి జాతి గర్విస్తుంది. అలాంటి విజయబాటలో నడిచిన వీరులెందరో ఉన్నారు. వారిలో గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, అల్లూరి సీతారామరాజు మొదలగువారు. వీరిని మార్గదర్శకులుగా తీసుకుని ఎందరో వీర జవానులు కూడా ఉన్నారు.

4) గేయానికి మరో పేరు పెట్టండి ?

జ: గేయానికి మరోపేరు "భరతమాత ముద్దు బిడ్డ"

5) గేయ సారాంశాన్ని వ్రాయండి ?

జ: భారత దేశానికి విదేశీయుల కబంద హస్తాలలోనుంచి విముక్తిని ప్రసాదించిన వీరులందరికి మనం సెల్యూట్ చేయాలి. తమ జీవితాన్ని ధారపోసిన వీరులు, త్యాగధనులు ఎందరో ఉన్నారు. భరతమాతకి శృంఖలాల నుంచి విముక్తి కలిగించడానికి ఎందరో వీరజవానుల రక్తం రుధిరధారలుగా మారి భరతమాత పాదాలను తాకింది. అలాంటి త్యాగధనులకి మనం సెల్యూట్ చేయాలి. వారందరూ భరతమాత ముద్దుబిడ్డలని కవి ఈ గేయం ద్వారా తెలుపుతున్నాడు.

## పేజీ నెం.6

## IV. పదజాలం

### అ) వచనాలు

1) జాతులు 2) నదులు 3) బాటలు

4) నేతలు 5) సైనికులు

### ఆ) ఖాళీలు పూరించండి.

1) రక్కసుల 2) ముద్దు 3) చీకటింట

4) స్ఫూర్తిదాయక 5) విజయ

### ఇ) సొంత వాక్యాలు

1) జాతి : ప్రతి ఒక్కరూ జాతి గర్వించదగిన బిడ్డగా మారాలి.

2) నేతలు : నేతలు పరిపాలనను చేస్తారు.

3) రక్కసులు : రక్కసులు ప్రజలను అనేక బాధలకి గురిచేస్తారు.

4) గర్వం : ఇతరులకి చేసిన సహాయాన్ని తలచుకొని గర్వంగా భావించరాదు.

5) చీల్చి చెండాడడం : శత్రువులను చీల్చి చెండాడిన వారి ధైర్యానికి సెల్యూట్ చేయాలి.

### ఈ) పదాలు

1) సెల్యూట్ 2) గాంధీజీ 3) నెహ్రూ

4) శ్రీరాములు 5) సుభాష్ 6) పటేల్

## పేజీ నెం.7

### ఉ) వ్యతిరేక పదాలు

1) అపజయం 2) వెలుగు 3) సాయంత్రం

4) రాత్రి 5) ఏడుపు

### ఊ) ఖాళీలు పూరించండి.

1) నెహ్రూ 2) పటేల్ 3) సీతారామరాజు

**V. సృజనాత్మకత**

**1) మీకు తెలిసిన దేశ నాయకుడి జీవిత చరిత్రను మీ సొంత మాటలలో వ్రాయండి.**

జ: పొట్టి శ్రీరాములు గారి తల్లిదండ్రులు గురవయ్య, మహాలక్ష్మమ్మ. శ్రీరాములు స్వాతంత్ర్య సమరయోధుడు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులైన మహాపురుషుడు. ఆయన మహాత్మాగాంధీ ఆశయాల కోసం జీవితాంతం కృషి చేశారు. ఆంధ్ర రాష్ట్రం కోసం 1952, అక్టోబర్ 19న ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించారు. 56 రోజుల నిరాహార దీక్ష తరువాత 1952 డిసెంబర్ 15న ఆయన మరణించారు.

ఆయన మరణం "అమరజీవి"గా ఆయనను నిలిపింది. ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం పోరాడిన అమరజీవిగా ఆయనను స్మరించుకుంటారు.

**పేజీ నెం.9**

**అ) క్రియలను గుర్తించండి.**

1) ఎత్తుకొని 2) వేస్తున్నది 3) చూస్తున్నాడు
4) చదువుకుంటున్నాడు 5) చేస్తున్నాడు

**ఆ) పదాలు వ్రాయండి.**

1) పటేల్ 2) సీతారామ 3) నెహ్రూ
4) గాంధీ 5) బోసు

**ఇ) సొంత వాక్యాలు**

1) వర్షం : నిన్న సాయంత్రం నుంచి బోరున వర్షం కురుస్తోంది.
2) పొలం : లింగయ్య నాగలి తీసుకుని పొలం పనికి వెళ్ళాడు.

**ఈ) వాక్యాలు వ్రాయండి.**

1) గొడుగు : వర్షాకాలంలో గొడుగు వాడతారు.
2) బాణం : వేటగాడు పక్షులని వేటాడడానికి బాణం వేసాడు.
3) చెప్పులు : బయటికి వెళ్ళేటప్పుడు కాలికి చెప్పులు వాడతారు.
4) అరిటాకులు : అరిటాకులను భోజనానికి వాడతారు.
5) చింతగింజలు : చింతగింజలతో పిల్లలు ఆటలు ఆడతారు.

## పేజీ నెం.13

### III. స్వీయ రచన

**అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) లక్ష్మీదేవిని పూజించడం వల్ల ఏమి లభిస్తాయి ?

జ: లక్ష్మిదేవిని పూజించడం వల్ల ధనధాన్యాలు, అష్టైశ్వర్యాలు లభిస్తాయి.

2) దీపావళి పండుగను ప్రజలు ఎలా జరుపుకుంటారు ?

జ: దీపావళి పండుగ ముందురోజే ఇల్లు శుభ్రం చేసుకుంటారు. పండుగ రోజు తలస్నానం చేసి కొత్త బట్టలు కట్టుకుంటారు. ఇంటికి మామిడి తోరణాలు కడతారు. వాకిలిలో ముగ్గులు తీర్చిదిద్దుతారు. పూలతో ఇంటిని అలంకరిస్తారు. రకరకాల పిండి వంటలు చేస్తారు. దేవునికి నివేదన చేస్తారు. సాయంత్రం లక్ష్మీదేవిని పూజించి ఇంటి లోపల బయట దీపాలతో అలంకరించి టపాసులు కాలుస్తారు. పండుగను ఆనందంగా చేసుకుంటారు.

3) దీపావళి అనగానేమి ?

జ: దీపావళి అనగా దీపాల వరుస.

4) దీపావళి ఏ మాసంలో జరుపుకుంటారు?

జ: దీపావళి పండుగను అశ్వీయుజ మాసంలో జరుపుకుంటారు.

5) నరకాసురుడనే రాక్షసుడిని ఎవరు సంహరించారు?

జ: నరకాసురుడనే రాక్షసుడిని శ్రీకృష్ణుడు సత్యభామతో కూడి సంహరించాడు.

## పేజీ నెం.14

### IV. పదజాలం

**అ) వ్యతిరేక పదాలు**

1) దయ్యాలు 2) మరణించడం 3) శాపం 4) చీకటి

**ఆ) వచనాలు**

1) దీపాలు 2) సమయాలు 3) పండుగలు

4) పూజలు 5) వంటలు 6) రోజులు

**ఇ) ఖాళీలు పూరించండి.**

1) అష్టైశ్వర్యాలు 2) ఆనందంగా 3) రంగవల్లులు

4) తోరణాలు 5) లక్ష్మీ

## పేజీ నెం.15

**అ) విశేషణాలు**

1) నల్లని పిల్లి 2) పెద్ద కర్ర 3) పెద్ద ముగ్గు

4) ఎక్కువ మక్కువ

## పేజీ నెం.16

**అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) హిందువుల ముఖ్యమైన పండుగ పేరు ఏమిటి ?

జ: దీపావళి

2) "బాణాసంచా" అంటే ఏమిటి ?

జ: టపాకాయలు, మతాబులు

3) నరకాసురుడు ఎన్ని లోకాలను పీడించాడు?

జ: నరకాసురుడు ముల్లోకాలను పీడించాడు.

4) శ్రీ మహావిష్ణువు ఏ యుగంలో శ్రీకృష్ణుడిగా అవతరించాడు?

జ: శ్రీమహావిష్ణువు ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడిగా అవతరించాడు.

5) దీపావళి పండుగ నాడు సాయంత్రం ఏ దేవిని పూజిస్తారు?

జ: దీపావళి పండుగ రోజు సాయంత్రం లక్ష్మీదేవిని పూజిస్తారు.

**ఆ) ఖాళీలు పూరించండి.**

1) బంతి పూలతో 2) ఇంటిని

**ఇ) సొంతవాక్యాలు**

1) పండుగ : పిల్లలు, పెద్దలు ఆనందంగా జరుపుకునే పండుగలు. వాటిలో ప్రత్యేకమైనది దీపావళి.

2) చీకటి : రాజు చీకటిలో దీపం పట్టుకొని పొలానికి కాపు కాయడానికి వెళ్ళాడు.

3) దీపాలు : దీపావళి పండుగ రోజు ప్రతి ఇంటి గడప ముందు దీపాలు పెడతారు.

**ఈ) పండుగల పేర్లు వ్రాయండి.**

1) దీపావళి 2) ఉగాది 3) శివరాత్రి

4) రాఖీ 5) దసరా

## పేజీ నెం.౨౦

## III. స్వీయ రచన

**అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) సీతారామరాజు ఎక్కడ జన్మించారు?

జ: సీతారామరాజు విశాఖపట్టణం జిల్లాలోని పాండ్రంగి గ్రామంలో జన్మించారు.

2) సీతారామరాజు తల్లిదండ్రుల పేర్లు ఏమిటి?

జ: సీతారామరాజు తల్లి సూర్యనారాయణమ్మ, తండ్రి వెంకట రామయ్య గారు.

3) సీతారామరాజు తండ్రిని ఎప్పుడు కోల్పోయారు?

జ: సీతారామరాజు గారు ఆరవ తరగతి చదువుతున్నప్పుడు తన తండ్రిని కోల్పోయారు.

4) సీతారామరాజును గూర్చి పది వాక్యాలు వ్రాయండి?

జ: సీతారామరాజు పాండ్రంగి గ్రామంలో జన్మించారు. సీతారామరాజు గారి తల్లి సూర్యనారాయణమ్మ, తండ్రి వెంకట రామయ్య గారు. ఆయన ఆరవ తరగతి చదువుతున్నప్పుడు తండ్రిని కోల్పోయారు. చిన్నప్పటినుంచే రామరాజులో దైవభక్తి, నాయకత్వపు లక్షణాలు, దానగుణం, సేవాభావము అధికంగా ఉండేవి. నిత్యపూజ చేసేవారు.

బ్రిటీష్ వారి దురాగతాలు కొనసాగుతున్న సమయంలో 30 నుంచి 40 గ్రామాలకి నాయకుడై ప్రజలకి విలువిద్యలు నేర్పి పోరాటానికి సిద్ధం చేయసాగాడు. మన్నెం ప్రజలకి పూర్తి సహాయ సహకారాలు అందజేసేవాడు.

మన్నెం ప్రజలు, బ్రిటీష్ వారి సైన్యానికి, ఎదురు తిరగసాగారు. ఈ విషయం తెలుసుకున్న మేజర్ గుడాల్ ఏ విచారణ జరపకుండానే 1924 మే 8న సీతారామరాజును కాల్చి చంపాడు. తన 27 ఏండ్ల వయస్సులోనే అల్లూరి సీతారామరాజు అమరుడైనాడు.

5) సీతారామరాజు ఎవరి చేతిలో ఎలా చనిపోయినారు?

జ: ఏటి ఒడ్డున స్నానం చేస్తుండగా పోలీసులు చుట్టుముట్టి రాజును బంధించారు. కొవ్వూరులో విడిది చేసి ఉన్న మేజర్ గుడాల్ వద్దకు రాజును తీసుకుని వెళ్ళారు. బందీగా ఉన్న రాజును ఏ విచారణ లేకుండానే మేజర్ గుడాల్ కాల్చిచంపాడు. 27 ఏండ్ల వయస్సులోనే సీతారామరాజు అమరుడైనాడు.

## పేజీ నెం.21

## IV. పదజాలం

### అ) ఖాళీలు

1) అమరుడు　2) కృష్ణదేవి　3) పదివేల

4) రూథర్‌ఫర్డ్　5) జీవనాధారము

### ఆ) సొంత వాక్యాలు

1) గిరిజనులు : సీతారామరాజు గిరిజనులకి రక్షణగా నిలిచారు.

2) బ్రిటీష్‌వారు : విచక్షణా రహితంగా బ్రిటీష్‌వారు ప్రజలను శిక్షిస్తారు.

3) వ్యవసాయము : రైతులు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తారు.

4) జీవనాధారము : పల్లె ప్రజలకి వ్యవసాయమే జీవనాధారము.

### ఇ) వ్యతిరేక పదాలు

1) స్నేహం　2) అక్రమంగా　3) సుఖాలు

4) ఖర్చు　5) మరణించడం

## పేజీ నెం.22

### ఈ) నాయకుల పేర్లు

1) గాంధీ　2) కలాం　3) పటేల్

4) నెహ్రూ　5) అంబేద్కర్　6) ఇందిరాగాంధీ

7) పొట్టి శ్రీరాములు

### ఉ) వచనాలు

1) రూపాలు　2) నాయకులు　3) సభలు　4) నదులు

5) కుటుంబాలు　6) ఆదాయాలు　7) గ్రామాలు　8) గుణాలు

## పేజీ నెం.24

### అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) సీతారామరాజు జన్మస్థలం ఏది?

జ: విశాఖపట్టణం జిల్లా, పాండ్రంగి గ్రామం.

2) రామరాజుకి ఉపనయనం ఏ సంవత్సరంలో జరిగింది?

జ: 14 సంవత్సరాల వయస్సులో ఉపనయనం జరిగింది.

3) 1918 సంవత్సరంలో రామరాజు కుటుంబం ఏ గ్రామంలో ఉన్నారు?

జ: 1918 సం॥లో రామరాజు కుటుంబం "తుని"లో ఉంది.

4) మన్యంలోని గిరిజనుల జీవితం ఎలా ఉండేది?

జ: మన్యంలోని గిరిజనుల జీవితం బ్రిటీష్‌వారి కబంద హస్తాలలో చిక్కి అతి దుర్భలంగా ఉండేది.

5) మన్యంలోని గిరిజనులు ఎవరిని ఎదిరించారు?

జ: మన్యంలోని గిరిజనులు బ్రిటీష్‌వారిని ఎదిరించారు.

**ఆ) సరిచేసి వ్రాయండి.**

1) ముప్పతిప్పలు 2) కలెక్టర్ 3) భయంకరం

4) బ్రిటీష్

**ఇ) ఖాళీలు పూరించండి.**

1) రూథర్‌ఫర్డ్ 2) 30 నుంచి 40 3) మునుసబు

4) దిగ్బంధనం 5) మరణవార్త

**పేజీ నెం.25**

**ఈ) సరిచేసి వ్రాయండి.**

1) వృద్ధులని కూడా విచక్షణ లేకుండా చంపారు.

2) అల్లూరి సీతారామరాజు 27 సం॥ల వయస్సులో అమరుడైనాడు.

3) రామరాజును గుడాల్ విచారణ లేకుండా చంపాడు.

4) రామరాజు గిరిజనులకి అండగా నిలిచాడు.

5) రామరాజుకి అన్నవరంలో 14 సం॥రాల వయసులో ఉపనయనం జరిగింది.

**ఉ) సొంత వాక్యాలు**

1) నివాసం : అడవులలో మృగాలు నివాసం ఉంటాయి.

2) సోదరి : నిన్న నా సోదరి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి.

3) బ్రిటీష్‌వారు : బ్రిటీష్‌వారు మన్యం ప్రజలను పీడించసాగారు.

4) నాయకులు : నాయకులు ప్రజలను పాలిస్తారు.

## పేజీ నెం.30

## III. స్వీయ రచన

### అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) తిన్నడి ఊరు పేరు ఏమిటి ?

జ: రాజంపేట ప్రాంతంలోని "ఉటుకూరు"లో తిన్నడు జన్మించాడు.

2) తిన్నడి తల్లిదండ్రుల పేర్లు ఏమిటి ?

జ: తిన్నడి తల్లి పేరు దత్త మరియు తండ్రి పేరు నాగడు.

3) "అర్చకుడు" అని ఎవరిని అంటారు ?

జ: దేవాలయాలలో భగవంతునికి పూజ చేసేవారిని పూజారులు లేదా అర్చకులు అని అంటారు.

4) తిన్నడి స్నేహితుల పేర్లు వ్రాయండి?

జ: తిన్నడి స్నేహితుల పేర్లు సోముడు మరియు కాముడు.

## పేజీ నెం.31

5) తిన్నడు ఏ జంతువుని వేటాడి చంపాడు?

జ: తిన్నడు అడవిలోని పందిని వేటాడి చంపాడు.

6) తిన్నడు ఎవరి భక్తుడు ?

జ: తిన్నడు శివుని భక్తుడు

7) తిన్నడు శివుని పూజను చేసిన విధానాన్ని వ్రాయండి?

జ: తిన్నడు శివ భక్తుడు. శివుడిని అమితంగా ఆరాధించేవాడు. శివునిలో ప్రత్యక్ష దైవాన్ని చూసాడు. శివుని అర్చనకై కొండ కింద ఉన్న నదిలోని నీటిని నోట నింపి పూలను సేకరించి తల మీద గ్రుచ్చుకొని శుభ్రం చేసిన మాంసం చేతులలోకి తీసుకుని ప్రతిరోజు కొండ మీద ఉన్న శివాలయాన్ని చేరుకునేవాడు. నోటిలోని నీటిని శివునిపైన వదిలేవాడు. అభిషేకం అయిందని తలచి తన జుట్టులో పెట్టుకున్న పూలను తీసి శివునిని అలంకరించేవాడు. తరువాత తాను తెచ్చిన మాంసాన్ని శివునికి నైవేద్యంగా సమర్పించేవాడు. ఈ విధంగా తిన్నడు శివుడిని ప్రతిరోజు పూజించేవాడు.

8) అర్చకుడు ఎందుకు బాధపడ్డాడు?

జ: ఎవరో ఆలయాన్ని అపవిత్రం చేస్తున్నారని భావించి అర్చకుడు బాధపడ్డాడు.

9) తిన్నడికి శివదర్శనం ఎప్పుడు, ఎలా జరిగింది?

జ: తిన్నడు శివభక్తుడు. ప్రతిరోజు శివునికి పూజ చేసేవాడు. తాను తెచ్చిన పుక్కిటి నీటితో అభిషేకించి తెచ్చిన పూలను అలంకరించి, పండ్లని, మాంసాన్ని రుచి చూసి బాగుందని తెలుసుకున్న తరువాత శివునికి నైవేద్యంగా పెట్టేవాడు. ఇలా కొంతకాలం పూజించిన తరువాత ఒకనాడు పూజకై బయలుదేరి ఆలయాన్ని చేరుకోగా ఆలయంలో ఉన్న శివుని కంట రక్తం కారడం గమనించాడు. బాధతో తిన్నడు బిగ్గరగా ఏడ్వసాగాడు. కొంతసేపటికి ఒక ఆలోచన వచ్చి కన్నుకి కన్నే సరైనదని భావించి తన కన్నును బాణంతో తీసి శివునికి పెట్టాడు. రక్తం కారడం ఆగింది. అది చూసి తిన్నడు చాలా ఆనందించాడు. కాని కొంత సమయం తర్వాత రెండవ కంటి నుండి కూడా రక్తం కారసాగింది. అది చూసిన తిన్నడు వైద్యం తెలిసిందే కదా అని తన మరో కన్నును బాణంతో తీయడానికి ప్రయత్నించసాగాడు. అది గమనించిన శివుడు తిన్నడి మూఢ భక్తికి మెచ్చి దర్శనమిచ్చాడు.

5) శివుడు తిన్నడిని ఏమని పిలిచాడు?

జ: శివుడు తిన్నడిని "కన్నప్ప" అని పిలిచాడు.

## IV. పదజాలం

### అ) ఖాళీలు పూరించండి.

1) పందిని  2) శివుడిని  3) మతి

4) అనుభూతితోనే  5) తిన్నడు

### ఆ) సొంత వాక్యాలు

1) అభిషేకం : శివునికి నీటితో అభిషేకం చేస్తారు.

2) ఆనందం : పిల్లలు సెలవులు వస్తే ఆనందంగా ఆడుకుంటారు.

3) వేటాడడం : జంతువులను వేటాడడానికి రాజులు అడవులకి వెళతారు.

4) మూర్ఖుడు : ఎంత మంచి చెప్పినా మూర్ఖునికి అర్థం కాదు.

5) మిత్రులు : మురళి మిత్రులతో కలిసి ఆటలు ఆడడానికై పార్క్‌కి వెళ్ళాడు.

## పేజీ నెం.32

**ఇ) పర్యాయ పదాలు**

1) వేగంగా = తొందరగా, శీఘ్రంగా

2) అనుమానము = సందేహము, సంశయము

3) ఆనందం = సంతోషం, హర్షం

4) కన్నీరు = అశ్రువులు, భాష్పాలు

5) ఈశ్వరుడు = శివుడు, పరమేశ్వరుడు

**ఈ) వ్యతిరేక పదాలు**

1) తెలియక 2) అపవిత్రత 3) గడవకపోవడం

4) చివర 5) శత్రువు

**ఉ) సరైన పదాన్ని వ్రాయండి.**

1) ఆరాధిస్తాడు 2) పరిరక్షించాలి

**V. సృజనాత్మకత**

**1) మీకు తెలిసిన భగవత్ భక్తులలో ఉన్న భక్తితత్వాన్ని వివరించండి.**

జ: భగవంతుని పట్ల భక్తి అనేక రూపాల్లో వ్యక్తమవుతుంది. దీనిని పురాణాలలో నవ విధ భక్తి మార్గాలుగా వివరించారు. అవి శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనంగా చెప్పబడుతున్నాయి.

ధ్రువుడు అనే బాలుడి భక్తిని గూర్చి వివరిస్తాను. సవతి తల్లి అవమానించడంతో మనస్తాపం చెంది కేవలం ఐదేళ్ళ వయస్సులోనే అడవికి వెళ్ళి తపస్సు చేసాడు. అతని ఏకైక కోరిక తన తండ్రి వద్ద ప్రేమను పొందడం, సవతి తల్లి కారణంగా ప్రేమను పొందలేక పోవడంతో నారద ముని మార్గదర్శకత్వంలో ధ్రువుడు విష్ణువును గురించి తీవ్రంగా ధ్యానం చేశాడు. అతని అచంచలమైన సంకల్పం మరియు అతని తపస్సునకు మెచ్చి విష్ణువు ప్రత్యక్షమై అతని కోరికని తీర్చి అందరు అచ్చెరువొందేలాగ ఆ బాలునికి ఉత్తర ధృవ నక్షత్రంగా శాశ్వత స్థానాన్ని ప్రసాదించాడు. అది విశ్వ ప్రళయం వచ్చినా చెక్కుచెదరకుండా ఉంటుంది. ధ్రువుని భక్తితత్వం "వందనం" మరియు "తపస్సు" ద్వారా కోరికలను అధిగమించి స్వచ్ఛమైన భక్తిని సాధించాడు.

## పేజీ నెం.33

**అ) జంట పదాలు**

1) రామ మంత్రం 2) రామ బాణం 3) రామసేతు

4) రామనామం 5) రామరాజ్యం 6) రామదాసు

## పేజీ నెం.34

**అ) నామవాచకాలు, సర్వనామాలు**

1) గోపి, ఐస్క్రీమ్ (నామ వాచకము) – అక్కడ (సర్వనామము)

2) రాధ, గీత (నామ వాచకము) – వారు (సర్వనామము)

3) గోవిందు, ఢిల్లీ (నామ వాచకము) – అక్కడ (సర్వనామము)

**ఆ) సొంత వాక్యాలు**

1) వేగంగా : విమానం అన్ని వాహనాల కన్నా తొందరగా ప్రయాణం చేస్తుంది.

2) కన్నీరు : బాధలో కన్నీరు వస్తుంది.

3) ఆనందం : సీత పరీక్ష పాసయిందని వాళ్ల అమ్మ చాలా ఆనందించింది.

**ఇ) పదాలు కలిపి వ్రాయండి.**

1) పాలకూర 2) తోటమాలి 3) కోకిల పాట

4) రామబాణం

**ఈ) సరైన పదాన్ని వ్రాయండి.**

1) గొడుగు 2) మామిడి 3) ఉన్ని దుస్తులు

4) మల్లెపూలు 5) మిరపకాయ బజ్జీలు

## పేజీ నెం.38

### III. స్వీయ రచన

**అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) తాత ఎందుకు ఫాస్ట్‌ఫుడ్స్ తినొద్దని అన్నారు ?

జ: అనారోగ్యం వస్తుందని తాత ఫాస్ట్‌ఫుడ్స్ తినొద్దని అన్నారు.

2) ఈ పాఠంలో ఎవరెవరి మధ్య సంభాషణ జరిగింది?

జ: ఈ పాఠంలో తాత, మనవడి మధ్య సంభాషణ జరిగింది.

3) ఆరోగ్యంగా ఉండాలంటే ఏమి తినాలి ?

జ: ఆరోగ్యంగా ఉండాలంటే పాలు, పండ్లు, ఆకు కూరలు, నెయ్యి ముఖ్యంగా ఇంటి భోజనం తినాలి.

4) చిన్నప్పుడు తాత ఎలా ఉండేవాడు?

జ: చిన్నప్పుడు తాత ఇంటి భోజనం చేసేవారు. ఇంకా స్కూలు అయిపోయిన తరువాత రకరకాల ఆటలు ఆడేవారు. అందుకనే తాత ఆరోగ్యంగా ఉండేవారు.

5) ఆరోగ్యాన్ని ఐశ్వర్యంతో ఎందుకు పోల్చారు?

జ: ఆరోగ్యంగా ఉంటే దేనినయినా సాధించవచ్చును. కనుక ఆరోగ్యాన్ని ఐశ్వర్యంతో పోల్చారు.

### IV. పదజాలం

**అ) వ్యతిరేక పదాలు**

1) ఒప్పు 2) అనారోగ్యం 3) బాలేదు

4) బయటి భోజనం 5) మరణించడం 6) తినకూడదు

## పేజీ నెం.39

**ఆ) ఖాళీలు పూరించండి.**

1) ఆటలు 2) అమ్మ వండిన 3) మహాభాగ్యము

4) పోషక పదార్థాలు 5) వ్యాయామం

**ఇ) సొంత వాక్యాలు**

1) అనారోగ్యం : వర్ణికకి అనారోగ్యం రావడంతో బడికి చాలారోజులు వెళ్ళలేదు.

2) మంచిమాట : పెద్దలు చెప్పే మంచి మాటలు పిల్లలు విని ఆచరించాలి.

3) ఆటలు : మాన్విత రోజు సాయంత్రం ఆటలు ఆడుతుంది.

4) వ్యాయామం : ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యాయామం చేయాలి.

**ఈ) పదాలు గుర్తించి ' ◯ ' చుట్టండి.**

1) పాలు, నెయ్యి  2) పాలకూర  3) పెరుగు

## పేజీ నెం.41

**అ) స్వాతంత్ర్య దినోత్సవం మీ పాఠశాలలో ఎలా జరుపుతారో వ్రాయండి.**

జ: గోపి : వేణు నువ్వు నిన్ననే ఊరినుంచి వచ్చావు కదా. మీ బడిలో స్వాతంత్ర్య దినోత్సవం ఎలా జరుపుకున్నారు?

వేణు : మా ఊరి బడిలో స్వాతంత్ర్య దిన్సోతవ వేడుకలు చాలా బాగా జరుపుతారు.

గోపి : ఏమి చేస్తారు?

వేణు : వారం రోజుల ముందునుంచి ఆటలు ఆడిస్తారు. వివిధ ఆటలలో గెలిచిన వారికి స్వాతంత్ర్య దినోత్సవం రోజున బహుమతులు ఇస్తారు.

గోపి : ఇంకా ఏమి చేస్తారు?

వేణు : మా స్కూల్ హెడ్‌మాస్టర్ జెండాని ఎగురవేస్తారు. స్వాతంత్ర్య సమరయోధుల గురించి చెబుతూ, వారు స్వాతంత్ర్యం కోసం ఎలా పోరాడారో కథలుగా చెప్తారు. తరువాత పిల్లలందరికి మిఠాయిలు పంచి పెడతారు.

గోపి : నేను కూడా మీ స్కూల్‌కి రావచ్చునా?

వేణు : తప్పకుండా రా! గోపి. ఇద్దరం కలిసి సంతోషంగా గడుపుదాం.

గోపి : అయితే సరే. నేను తప్పక వస్తాను బై.. బై..

వేణు : బై.. బై..

**ఆ) జాతీయ జెండాను గురించి కొన్ని వాక్యాలు వ్రాయండి?**

1) జాతీయ జెండాను "తిరంగా" అని పిలుస్తారు.

2) దీనిని పింగళి వెంకయ్య గారు రూపకల్పన చేసారు.

3) దీనిపై భాగంలో కాషాయం రంగు ధైర్యం, త్యాగాన్ని సూచిస్తుంది.

4) మధ్యలో ఉన్న తెలుపు శాంతి, సత్యం తెలుపుతుంది.

5) కింద ఉన్న ఆకుపచ్చ రంగు ఫలసాయం, శ్రేయస్సును సూచిస్తాయి.

6) మధ్యలో ఉన్న అశోక చక్రం 24 ఆకులను కలిగి ఉంటుంది. ఇది నిరంతర ప్రగతిని సూచిస్తుంది.

**ఇ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) అనారోగ్యం వలన కలిగే నష్టాలు 5 వాక్యాలలో వ్రాయండి.

జ: అనారోగ్యం అన్నది బయట బజారులోని అమ్మే ఆహారం తినడం వల్ల వస్తుంది. అనారోగ్యం వస్తే తరచుగా జ్వరం వస్తుంది. వైద్యుడిని సంప్రదించాల్సి వస్తుంది. జ్వరం తగ్గడానికి మందులు, ఇంజక్షన్లు వాడాల్సి వస్తుంది. ఏది తినబుద్ధి కాదు. అందువల్ల నీరసం వస్తుంది. బడికి వెళ్ళడానికి వీలుపడదు. పాఠాలు ముందుకి వెళ్ళిపోతాయి. చదువులో వెనకబడతారు. అందువల్ల ప్రతీ ఒక్కరూ అనారోగ్యం రాకుండా చూసుకోవాలి.

2) వేటిని ఫాస్ట్ ఫుడ్స్ అని అంటారు?

జ: బజారులో బండ్ల మీద దొరికే పిజ్జా, బర్గర్, సమోసా, చాట్ వీటన్నింటిని ఫాస్ట్ ఫుడ్స్ అని అంటారు.

3) ఫాస్ట్ ఫుడ్స్ ఎందుకు తినకూడదు ?

జ: ఫాస్ట్ ఫుడ్స్ వల్ల ఆరోగ్యం పాడవుతుంది. బయట దొరికే ఆహార పదార్థాలను నిల్వ ఉంచుతారు. అంతేకాకుండా నిల్వ నూనెలతో పదార్థాలు వండుతారు. దీనివలన ఆరోగ్యం పూర్తిగా పాడవుతుంది. చిప్స్, కట్‌లెట్ అంటూ జంక్ ఫుడ్స్ తినకూడదు. వీటిలో నిల్వ చేయడానికి కొన్ని రసాయనాలను కలుపుతారు. వాటివల్ల అనారోగ్యం కలుగుతుంది. కనుక ఫాస్ట్ ఫుడ్స్ తినకూడదు.

## పేజీ నెం.45

**II.**

**ఆ) ప్రశ్నలు తయారు చేయండి.**

1) కుక్కకి ఏమి దొరికింది?

2) కుక్క నీటిలో ఎవరిని చూసింది?

3) కుక్క ఎందుకు ఏడుస్తూ కూర్చుంది?

4) కాలువ మీద ఏమి ఉంది?

5) రొట్టె ముక్క ఎక్కడ పడిపోయింది?

## పేజీ నెం.46

**III. స్వీయ రచన**

**అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) కిష్టయ్య దుకాణంలో ఏ పనులు చేసేవాడు?

జ: కిష్టయ్య దుకాణం ఊడ్చేవాడు. బిందెలతో నీరు తెచ్చేవాడు. డబ్బాలన్నీ శుభ్రంగా తుడిచేవాడు.

2) సోమయ్యకి కిష్టయ్య అంటే ఎందకు ఇష్టం?

జ: దుకాణంలో అన్ని పనులు చేస్తూ, నమ్మకంగా ఉంటాడు. కనుక సోమయ్యకి కిష్టయ్య అంటే చాలా ఇష్టం.

3) కిష్టయ్య ఎటువంటివాడు?

జ: కిష్టయ్య సోమయ్య దుకాణంలో పనిచేసేవాడు. సోమయ్య కిష్టయ్యని ఎంతగానో నమ్మాడు. కాని కిష్టయ్య సోమయ్యకి తెలియకుండా చిన్న చిన్న మొత్తాలను దొంగతనం చేసేవాడు. ఇంకా సోమయ్యకి తెలియకుండా తినుబండారాలను తీసుకుని తినేవాడు. కాని కిష్టయ్య ఇలాంటి దొంగతనాలు చేస్తున్నాడని సోమయ్యకి తెలియదు.

4) కిష్టయ్య సోమయ్యని క్షమించమని ఎందుకు అడిగాడు?

జ: కిష్టయ్య సోమయ్యకి తెలియకుండా సోమయ్య లేని సమయం చూసి గల్లా పెట్టెలో నుంచి 5000/- రూపాయలు దొంగతనం చేసాడు. అది తెలిసిన సోమయ్య కిష్టయ్యను బాగా తిట్టి కొట్టాడు. తెలియక తప్పు చేసాను, తనని క్షమించమని కిష్టయ్య డబ్బులు తిరిగి ఇచ్చివేసి సోమయ్యను అడిగాడు.

5) ఈ కథకి మరో పేరు పెట్టండి?

జ: ఈ కథకి మరో పేరు "నమ్మకద్రోహం" అని పేరు పెట్టవచ్చును.

**IV. పదజాలం**

**అ) వ్యతిరేక పదాలు**

1) సాయంత్రం 2) పగలు 3) నవ్వడం

4) విచారం 5) పనివాడు 6) బాగుచేయడం

**ఆ) సొంత వాక్యాలు**

1) పని : రైతులు పొలంలో పని చేస్తారు.

2) సంతోషం : గిరిజకి రమ పూలజడ కుట్టడంతో గిరిజ చాలా సంతోషపడింది.

3) అల్లరి : తుంటరి పిల్లలు అల్లరి చేస్తారు.

4) ఎలుక : పిల్లికి ఎలుక ఆహారం.

## పేజీ నెం.47

**ఈ) ఖాళీలు పూరించండి.**

1) 50 రూపాయల నోటు 2) ఎలుకకి 3) సోమయ్య

4) ఎలుక 5) 20

## పేజీ నెం.49

**అ) సొంత వాక్యాలు**

1) జంతువులు : జంతువులు అడవిలో ఉంటాయి.

2) పరీక్ష : పిల్లలకి ప్రతీ సంవత్సరం చివరిలో పరీక్షలు ఉంటాయి.

3) తప్పుడు పనులు : గోపి మిగిలిన స్నేహితులతో కలిసి తప్పుడు పనులు చేస్తాడు.

4) విజయం : మురళి క్రికెట్ ఆటలో విజయం సాధించాడు.

5) శత్రువు : మంచి వారికి మిత్రులకన్నా శత్రువులు ఎక్కువగా ఉంటారు.

**ఆ) కాలాలను గుర్తించి వ్రాయండి.**

1) భూతకాలం 2) వర్తమాన కాలం 3) వర్తమాన కాలం

4) భూత కాలం 5) భూతకాలం

**ఇ) వ్యతిరేక పదాలు**

1) సాయంత్రం 2) పగలు 3) నవ్వడం

4) విచారం 5) పనివాడు

**ఉ) సొంత మాటలలో వ్రాయండి.**

1) నీవు ఎలుకవైతే ఏమి చేస్తావు?

జ: పాఠంలోని ఎలుక కిష్టయ్యకి బుద్ధి చెప్పింది. నేను ఎలుకనైతే ప్రమాదంలో ఉన్నవారిని రక్షిస్తాను. మా సోదరుడు ఒకసారి ఒక పులి వలలో చిక్కితే ఆ వలను కొరికి పులిని రక్షించాడు. నేను కూడా అలానే ఎవరికైనా సహాయం అవసరమైన వారికి సహాయం చేస్తాను.

**పేజీ నెం.53**

**III. స్వీయ రచన**

**అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) "మా చిన్నబ్బాయి ఈ రోజు చాలా గొడవ చేసాడు" అని ఎవరు ఎవరితో అన్నారు?

జ: "మా చిన్నబ్బాయి ఈ రోజు చాలా గొడవ చేసాడు" అని రామకృష్ణ కవి రాయల వారితో అన్నారు.

2) తెనాలి రామలింగడు సభలో రాజుతో ఏమని అన్నాడు?

జ: తెనాలి రామలింగడు సభలో రాజుతో చిన్నపిల్లలకి నచ్చచెప్పడం అంత తేలికైన పనేమి కాదు. అంతకన్న కష్టమైన పని వేరొకటి ఉండదు అని అన్నాడు.

3) రామలింగడు సంచిలో ఏమి పెట్టమని రాజును అడిగాడు?

జ: రామలింగడు సంచిలో ఏనుగును పెట్టమని రాజును అడిగాడు.

4) పిల్లలు ఎలా మారాం చేస్తారో వ్రాయండి?

జ: పిల్లలు వాళ్ళు కావాలనుకున్నది వారికి ఇచ్చేవరకు ఏడ్చి గోల చేస్తారు. వాళ్ల ఏడుపు వలన మనకి ఏ పని తోచదు. వాళ్ళ ఏడుపు ఆపడానికి వాళ్లు అడిగినది ఎంతైనా కొని ఇస్తాము.

5) రాజు రామలింగడిని ఎక్కడికి తీసుకుని వెళ్ళాడు?

జ: రాజు రామలింగడిని బజారుకి తీసుకుని వెళ్ళాడు.

**IV. పదజాలం**

**అ) వ్యతిరేక పదాలు**

1) పెద్దలు 2) విచారం 3) నవ్వడం

4) అర్థం అవ్వకపోవడం 5) ఒప్పుకోకపోవడం

**పేజీ నెం.54**

**ఆ) వచనాలు**

1) మిఠాయిలు 2) దుకాణాలు 3) సంచులు

4) ఏనుగులు 5) చేష్టలు 6) పిల్లలు

7) కష్టాలు 8) శోకాలు 9) సభలు

10) గొడవలు

**ఇ) ఖాళీలు పూరించండి.**

1) ఆలస్యంగా 2) ఏనుగుని 3) కోతలు

4) మిఠాయి 5) ఓడిపోయానని

**ఈ) సొంత వాక్యాలు**

1) మారాం : బుజ్జి తనకి మిఠాయి కావాలని మారాం చేసింది.

2) ఓడిపోవడం : మురళికి ఆటలలో ఓడిపోవడం అంటే అస్సలు ఇష్టం ఉండదు.

3) గొడవ : సురేష్ తోటి పిల్లలతో ఎప్పుడూ గొడవ పడతాడు.

**పేజీ నెం.55**

**ఉ) పదాలు సరిచేసి వ్రాయండి.**

1) భీష్మించుకుని 2) రామలింగడు 3) ఏనుగు

4) ఓడిపోవడం 5) కృష్ణదేవరాయలు

**ఊ) సొంత వాక్యాలు**

1) సముదాయించడం : పిల్లలని సముదాయించడం కష్టం అని రాజుతో రామలింగడు అన్నాడు.

2) అనుమానించడం : రాజు రామలింగడు కోతలు కోస్తున్నాడు అని అనుమానించాడు.

3) మిఠాయి : రామలింగడు రాజును మిఠాయి కొనమని అడిగాడు.

4) దుకాణం : రామలింగడు దుకాణంలో కనిపించిన రంగురంగుల సంచిని కొని ఇవ్వమని రాజు దగ్గర మారాం చేశాడు.

## VI. ప్రాజెక్ట్ పని

**1) రామలింగడి గురించి వ్రాయండి.**

జ: తెనాలి రామకృష్ణుడు విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజాలలో ప్రముఖుడు. తన అపారమైన పాండిత్యం, చాతుర్యం, మరియు అద్భుతమైన హాస్య చతురతతో "వికటకవి" గా ప్రసిద్ధి చెందాడు.

**ఆయన గురించిన ముఖ్యమైన విశేషాలు :** అసలు పేరు గార్లపాటి రామకృష్ణ. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు సమీపంలో ఉన్న తెనాలి గ్రామం నుండి రావడంతో కాలక్రమేణా ఆయన "తెనాలి రామలింగ" మరియు "తెనాలి రామ"గా పిలవబడ్డారు. ఆయన తండ్రి రామయ్య, తల్లి లక్ష్మమ్మ.

**ప్రసిద్ధి చెందిన రచనలు:** సంస్కృతం మరియు తెలుగు భాషలలో దిట్ట. ఆయన రాసిన వాటిలో "పాండురంగ మహత్యం" అత్యంత ప్రసిద్ధమైనది.

రామలింగడు చాటు పద్యాలు వ్రాయడంలో ప్రసిద్ధి చెందారు. ఆయన తన తెలివి తేటలతో కష్టాల నుంచి బయటపడడమే కాకుండా ఇతరులను కూడా మోసాల నుండి కాపాడేవాడని అతని కథలు చెబుతాయి.

**హాస్యం - తెలివితేటలు :** రాయల ఆస్థానంలోని ఇతర పండితుల కంటే తన సమయస్ఫూర్తితో సమస్యలను పరిష్కరించి, కృష్ణదేవరాయల మన్ననలను పొందారు. రాయలవారికి ఏ కష్టం వచ్చినా, విదేశాల నుంచి సవాళ్లు ఎదురైనా వాటిని తన హాస్యంతో సులువుగా ఛేదించేవారు.

**తెనాలి రామకృష్ణ కథలు :** ఆయన చెప్పిన నీతి కథలు, హాస్యభరితమైన ఉదంతాలు తెలుగు సంస్కృతిలో భాగమయ్యాయి. పిల్లల కోసం ఈ కథలు పుస్తకాల రూపంలోనూ మరియు వీడియోల రూపంలో కూడా అందుబాటులో ఉన్నాయి.

## పేజీ నెం.57

**అ) చిన్న ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) ఈ కథలో చివరికి ఎవరు ఓడిపోయారు?

జ: ఈ కథలో చివరికి శ్రీకృష్ణదేవరాయలు ఓడిపోయాడు.

2) ఈ కథలో కవి పేరు ఏమిటి?

జ: ఈ కథలో కవి పేరు రామలింగడు.

3) "సంచి" పదానికి వచనం వ్రాయండి?

జ: సంచి పదానికి వచనం సంచులు.

4) మీకు తెలిసిన రెండు మిఠాయిల పేర్లు వ్రాయండి?

జ: జిలేబి, పాలకోవా.

5) ఈ పాఠంలో ఉన్న జంతువు పేరు ఏమిటి?

జ: ఈ పాఠంలోని జంతువు పేరు ఏనుగు.

**ఆ) సొంత వాక్యాలు**

1) ఆకాశం : రాత్రిపూట ఆకాశంలో నక్షత్రాలు మెరుస్తాయి.

2) తెలివితేటలు : పిల్లలు బలమైన ఆహారం తీసుకుంటే తెలివితేటలు పెరుగుతాయి.

3) అడవి : అడవిలో జంతువులు ఉంటాయి.

**ఇ) వికృతి పదాలు**

1) కుమారుడు = కొడుకు

2) ఆర్య = అయ్య

3) నీరము = నీరు

4) దీపము = దివ్వె

5) పుస్తకము = పొత్తము

6) సహాయము = సాయము

7) సింహము = సింగము

8) విద్య = విద్దె

9) రాక్షసుడు = రాకసి

10) రాత్రి = రాతిరి

## III. స్వీయ రచన

### అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) గౌతమికి ఎంత మంది పిల్లలు ? వారి పేర్లు ఏమిటి ?

జ: గౌతమికి ఇద్దరు పిల్లలు. వారి పేర్లు గోపి మరియు వనజ.

2) వనజ ఎటువంటిది? వనజ గురించి మీ అభిప్రాయము వ్రాయుము?

జ: వనజ చాలా బుద్ధిమంతురాలు. ఎంతో క్రమశిక్షణతో ఉండేది. అమ్మ చెప్పిన పనులు చేస్తూ బడికి వెళ్ళి శ్రద్ధగా చదువుకుంటూ ఉపాధ్యాయుల దగ్గర మంచి పేరు తెచ్చుకుని తల్లిని ఎంతో సంతోషపెట్టేది అని ఈ పాఠం ద్వారా అర్థమైనది.

3) గోపిని గురించి మీ సొంత మాటలలో వ్రాయండి?

జ: గోపి మంచి పిల్లవాడు కాదు. తల్లి మాట వినేవాడు కాదు. చెప్పిన పని చేసేవాడు కాదు. సరిగ్గా చదువుకునే వాడు కాదు. చెడు స్నేహితులతో కూడి చెడు అలవాట్లకు బానిసైనాడు. గోపి తన చేతులారా జీవితాన్ని పాడుచేసుకోసాగాడు. తల్లికి తెలియకుండా డబ్బులు దొంగతనం చేసేవాడు. తల్లి కొడుకు ప్రవర్తనకి చాలా బాధపడేది.

4) తల్లిదండ్రుల మాట వినకపోతే ఏమి జరుగుతుంది?

జ: తల్లిదండ్రులు ఎంతో అనుభవంతో మన జీవితం బాగుండాలని ఎన్నో విషయాలు చెబుతారు. వాటిని విని తప్పనిసరిగా పాటించాలి.

5) గౌతమి కొడుకుకి బుద్ధి చెప్పాలని ఎందుకు అనుకుంది?

జ: గోపి ప్రవర్తన సరిగ్గా లేకపోవడంతో గౌతమి గోపికి బుద్ధి చెప్పాలని అనుకుంది.

## పేజీ నెం.66

## IV. పదజాలం

### అ) వ్యతిరేక పదాలు

1) పట్నం 2) ఉదయం 3) వెలుగు

4) శత్రువులు 5) ద్వేషం 6) క్షమించకపోవడం

7) నవ్వడం 8) వాన

### ఆ) వచనాలు

1) బడులు 2) నీళ్ళు 3) రాత్రులు

4) చెట్లు 5) డబ్బులు 6) ఊళ్ళు

7) స్నేహితులు 8) పనులు

### ఇ) ఖాళీలు పూరించండి.

1) చెల్లి, అమ్మ 2) సత్రం 3) కొడుకు

4) దైవం 5) స్నేహితుల

### ఈ) పర్యాయ పదాలు

1) అమ్మ = తల్లి, మాత

2) కన్ను = నేత్రము, నయనము

3) ఆగ్రహం = కోపం, క్రోధం

4) ఇల్లు = గృహం, సదనం

5) కరుణ = దయ, జాలి

## పేజీ నెం.67

### ఉ) సొంత వాక్యాలు

1) స్నేహితుడు : స్నేహితులు అవసరానికి రాముకి సహాయం చేసారు.

2) విజయము : విజయ్ ఆటలలో విజయం సాధించాడు.

3) ఆకలి : పిల్లికి చాలా ఆకలి వేసింది.

4) ధనం : రాజు దగ్గర ధనం చాలా ఉంది.

5) ప్రేమ : కృష్ణ జంతువుల యందు, పక్షుల యందు చాలా ప్రేమ చూపిస్తాడు.

## పేజీ నెం.68

**అ) కాలాలు వ్రాయండి.**

1) వర్తమాన కాలం 2) భూత కాలం 3) వర్తమాన కాలం

4) భూత కాలం 5) తద్ధర్మ కాలం

## పేజీ నెం.69

**అ) కాలాలు గుర్తించండి.**

1) భూతకాలం 2) భూతకాలం 3) వర్తమాన కాలం

4) భూతకాలం 5) భూతకాలం

**ఆ) సొంత వాక్యాలు**

1) ఆకలి : గోపికి చాలా ఆకలి వేస్తోంది.

2) ధనం : సీత చాలా ధనవంతురాలు

**ఇ) వికృతి పదాలు**

1) ఇల్లు - గీము

2) కన్ను - చక్షువు

3) తీరము - దరి

4) కన్య - కన్నియ

5) శ్రీ - సిరి

**ఈ) పదాలు వ్రాయండి.**

1) కోట 2) మాట 3) గాలము

4) భజన 5) నటన

### పేజీ నెం.6

## III. స్వీయ రచన

### అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) కాళోజీ గారు అందుకున్న పురస్కారాల గురించి వ్రాయండి?

జ: కాళోజీ గారు 1972 సంవత్సరంలో తామపత్ర పురస్కారం పొందారు. 1992లో పద్మ విభూషణ్ బిరుదును అందుకున్నారు. ప్రజాకవి అన్న బిరుదును అందుకున్న మహాకవి కాళోజీ గారు. తెలంగాణ ప్రభుత్వం ఆయన గౌరవార్థం సెప్టెంబర్ 9న "తెలుగు భాషా దినోత్సవం"గా ప్రకటించింది.

2) కాళోజీ గారి తల్లిదండ్రుల పేర్లు ఏమిటి?

జ: కాళోజీ గారి తల్లి రమబాయమ్మ, తండ్రి కాళోజీ రంగారావు.

3) కాళోజీ గారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారు?

జ: కాళోజీ గారు 1914 సెప్టెంబర్ 9న కర్ణాటక రాష్ట్రంలోని రట్టిహళ్లి గ్రామంలో జన్మించారు.

4) కాళోజీ కవితలలో ఎటువంటి వ్యత్యాసాలు ఉండేవి?

జ: కాళోజీ కవితలలో ధనిక, పేదల మధ్య వ్యత్యాసాలు వివరించేవారు. అంతేకాకుండా తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం ఆయన గేయాలలో రూపుదిద్దుకుంటాయి.

5) కాళోజీ గారు ఏ సంవత్సరంలో మరణించారు? ఆయన దేహాన్ని ఎవరికి అందజేశారు?

జ: కాళోజీ గారు 2002 నవంబర్ 14న మరణించారు. ఆయన దేహాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అందజేశారు.

### పేజీ నెం.7

## IV. పదజాలం

### అ) ఖాళీలు పూరించండి.

1) పద్మవిభూషణ్ 2) ఉద్యమమే 3) బ్రతుకంతా

4) కాకతీయ 5) ఆరోగ్య విశ్వవిద్యాలయం

## ఆ) జతపరుచుము

| | |
|---|---|
| 1) 1914 సెప్టెంబర్ 9న | పద్మ విభూషణ్ బిరుదును పొందారు. |
| 2) సెప్టెంబర్ 9న | కాళోజీ జన్మించారు. |
| 3) 1972 సంవత్సరం | న్యాయశాస్త్ర పట్టా కాళోజీ పొందారు. |
| 4) 1992 సంవత్సరం | తామ్రపత్రం పొందారు. |
| 5) 1939 సంవత్సరం | కాళోజీ మరణించారు. |
| 6) 2002 నవంబర్ 13న | తెలుగు భాషా దినోత్సవంగా ప్రకటించారు. |

## V. సృజనాత్మకత

**1) కాళోజీ గారు చేసిన సేవ గణనీయమైనది. వివరించండి?**

జ: కాళోజీ గారు ప్రజాకవిగా ఎంతో పేరును గడించారు. కాళోజీ గారు తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయితగా ప్రఖ్యాతి గాంచారు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం ఆయన గేయాల ద్వారా ప్రజలందరికి తెలియపరిచారు. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, ఆరాచక పాలనకి వ్యతిరేకతను తెలుపుతూ ఎన్నో కవితలు వ్రాసారు. కాళోజీ గారు తన కవితలలో ధనిక పేదల వ్యత్యాసాలను వివరించారు. ప్రజలలో ఉత్తేజాన్ని కలగజేసేవారు. కాళోజీ గారు ఒక సిరాచుక్క లక్ష మెదడుల కదలిక అని అనేవారు. ఈయన స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, సత్యాగ్రహం జైలుశిక్షను కూడా అనుభవించారు. జననం నీదే, మరణం నీదే.. బ్రతుకంతా దేశానికి అని అన్నారు. ఆయన చేసిన సేవ గణనీయమైనది. దానిని ఎప్పటికి మరువలేము.

### పేజీ నెం.9

## అ) ప్రశ్నలు

**1) కాళోజీ గారు వ్రాసిన కథ (కవిత)ను వ్రాయండి?**

జ:
వెనుకకు చూస్తే భూతం
కనిపించును చూడకు అటు
లభ్యం కాని భవిష్యం
లక్ష్యిస్తూ రభసపడకు
వర్తమానం వ్యర్థం చేయని

కర్తవ్యం నీదని మరువకు
ప్రచార దాసులు శ్రవణకుమారులు
స్వయం వివేచన సంగతి ఎరుగరు
పశ్చాత్తప్తులు పూర్వతప్తులు
ప్రస్తుతమెరుగని వ్యక్తులు వ్యర్థులు

**2) కాళోజీ గారికి వచ్చిన బిరుదులు వ్రాయండి?**

జ: కాళోజీ గారు 1992లో పద్మవిభూషణ్ బిరుదును అందుకున్నారు. 1972లో తామ్రపత్ర పురస్కారం అందుకున్నారు. మరియు ప్రజాకవి అన్న బిరుదును కూడా పొందారు.

**ఆ) ప్రత్యక్ష కథనాన్ని పరోక్ష కథనంలోకి మార్చి వ్రాయండి?**

1) మురళి తనకి నిద్ర భయంకరంగా వస్తోందని అన్నాడు.

2) శృతి తాను కూడా బజారుకి వస్తానని అన్నది.

**ఇ) అర్థాలు**

| | | | |
|---|---|---|---|
| 1) | ధనికులు | = | గొప్పవారు |
| 2) | మరుగున ఉన్న | = | దాగి ఉన్న |
| 3) | వ్యత్యాసాలు | = | తేడాలు |
| 4) | జీవించడం | = | బతకడం |

**ఈ) వ్యతిరేక పదాలు**

| | | | |
|---|---|---|---|
| 1) | జననం | × | మరణం |
| 2) | ధనికులు | × | పేదవారు |
| 3) | కోల్పోవడం | × | పొందడం |
| 4) | ఆనందం | × | విచారం |
| 5) | కీర్తి | × | అపకీర్తి |

**ఉ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) తామ్రపత్ర పురస్కారం కాళోజీ గారు ఏ సంవత్సరంలో అందుకున్నారు?

జ: తామ్రపత్ర పురస్కారం 1972లో కాళోజీ గారు అందుకున్నారు.

2) "ఉద్యమమే ఊపిరి" అని ఎవరు అన్నారు?

జ: "ఉద్యమమే ఊపిరి" అని కాళోజీ గారు అన్నారు.

3) కాళోజీ గారు విద్యను అభ్యసించిన పాఠశాల పేరు ఏమిటి?

జ: కాళోజీ గారు "కాలేజియేట్" పాఠశాలలో విద్యనభ్యసించారు.

## పేజీ నెం.14

## III. స్వీయ రచన

### అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) ప్రసిద్ధి చెందిన ఆలయాల పేర్లు వ్రాయండి?

జ: ప్రసిద్ధి చెందిన ఆలయాలు శ్రీశైలం, తిరుపతి, కాశి, విజయవాడ కనకదుర్గ, యాదగిరిగుట్ట నరసింహస్వామి మొదలగునవి.

2) రామనాథ స్వామి ఆలయం గురించి వివరించండి?

జ: రామనాథ స్వామి ఆలయం 12వ శతాబ్దంలో నిర్మించబడినది. ఇది హిందూ శైవక్షేత్రం. ఈ ఆలయం తమిళనాడుకు చెందిన రామేశ్వరం ద్వీపంలో ఉన్నది. ఈ దేవాలయం 12వ జ్యోతిర్లింగంగా కొలువబడుతున్నది. జ్యోతిర్లింగం అనగా ద్వీపస్తంభం అని అర్థం. శ్రీరాముడు ఇక్కడ పరమశివుని పూజించాడని పురాణాలు చెబుతున్నాయి. ఈ ఆలయాన్ని దర్శించడానికి ప్రతీ ఏట వేల సంఖ్యలో ప్రజలు ఆలయానికి వెళుతుంటారు.

3) "శ్రీ బృహదీశ్వరాలయం" నిర్మాణం గూర్చి వ్రాయండి?

జ: "శ్రీ బృహదీశ్వరాలయం" తమిళనాడులోని తంజావూరులో ఉన్నది. ఈ ఆలయం అద్భుతమైన శిల్పకళతో దర్శనమిస్తుంది. ఈ ఆలయంలో చాలా భాగం గ్రానైట్ రాయితో నిర్మించారు. ఈ ఆలయ గోపురాన్ని 80 టన్నుల ఏకరాతి గ్రానైట్ శిలపై నిర్మించినట్లు తెలుస్తోంది. విచిత్రమైన విషయం ఏమిటంటే ఈ ఆలయానికి సుదూర ప్రాంతాలలో ఎక్కడా కూడా గ్రానైట్ నిల్వలు కనబడడం లేదు. ఈ 80 టన్నుల బరువు గల ఏకశీలను ఎక్కడినుంచి తెచ్చారు అన్నది ఇప్పటివరకు ఎవరూ కనుగొనలేకపోయారు.

4) విరూపాక్ష దేవాలయం ఏ శతాబ్దంలో ఎవరు నిర్మించారు?

జ: విరూపాక్ష దేవాలయాన్ని క్రీ.శ. 7వ శతాబ్దంలో రాజ విక్రమాదిత్య విజయానికి గుర్తుగా అతని భార్య నిర్మించింది.

## పేజీ నెం.15

**IV. పదజాలం**

**అ) ఖాళీలు పూరించండి.**

1) హంపి　　2) 6వ　　3) వెంకటేశ్వర స్వామి

4) 8　　5) తమిళనాడు

**ఆ) పదాలు విడదీయండి.**

2) శిల్ప + కళ　　3) దేవ+ఆలయాలు　　4) క్రీస్తు+శకం

5) ప్రగాఢము + అయిన

**ఇ)**

| | (ఎ) | (బి) |
|---|---|---|
| 1) | తిరుపతి | విశ్వనాథుడు |
| 2) | కాశి | బాలాజీ |
| 3) | తమిళనాడు | సిద్ధి వినాయకుడు |
| 4) | గుజరాత్ | మీనాక్షి దేవాలయం |
| 5) | బొంబాయి | సోమనాథుడు |

## పేజీ నెం.16

**అ) పురుషాలు గుర్తించండి.**

1) నేను టి.వి. చూస్తున్నాను (ఉత్తమ పురుష)

2) మేము గుడికి వెళుతున్నాము (మధ్యమ పురుష)

3) నీవు ఆటలు ఆడకు (మధ్యమ పురుష)

4) మేమందరం కలిసి తిరుపతికి వెళ్లాము (మధ్యమ పురుష)

5) ఆమె పాటలు బాగా పాడుతుంది (ప్రథమ పురుష)

6) గీత సీతతో నాకు చాలా ఆకలిగా ఉంది అని అన్నది (ఉత్తమ పురుష)

7) మురళి, రాధ, గోపి ఇంకా మిగిలిన వారందరూ కలిసి సినిమాకి వెళ్ళారు (ప్రథమ పురుష)

8) గోవర్ధనుడితో నీవు మా ఇంటికి ఎప్పుడు వస్తావని వర్ష అడిగింది (మధ్యమ పురుష)

## పేజీ నెం.17

**అ) వ్యతిరేక పదాలు**

1) పెద్ద × చిన్న 2) పొడవు × పొట్టి

3) రాత్రి × పగలు 4) ఎత్తు × పల్లము

5) ఆకాశం × భూమి 6) దేవుళ్ళు × దయ్యాలు

**ఆ) ఖాళీలు పూరించండి.**

1) 350 కి.మీ. 2) 300లో 3) తంజావూరు

4) 11వ 5) క్రీ.శ. 7వ శతాబ్దంలో

**ఇ) సొంత వాక్యాలు**

1) ఆలయాలు : ప్రతీ ఊరికి, గ్రామానికి, పల్లెకి ఒక ఆలయం ఉంటుంది.

2) సంపదలు : మనకున్న సంపదలు మన స్వార్జితమై ఉండాలి.

3) అంకితం : రామదాసు తన ప్రతీ కీర్తనని రామునికి అంకితం చేశాడు.

4) గోపురం : బృహదీశ్వరాలయ గోపురం 8 టన్నుల ఏకరాతి గ్రానైట్ శిలపై నిర్మించారు.

5) దర్శించడం : భక్తులు భగవంతుని దర్శించడానికి మందిరానికి వెళతారు.

6) భక్తులు : హనుమంతుడు రామ భక్తుడు

## పేజీ నెం.22

**III. స్వీయ రచన**

**అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) గోవిందుడు ఎటువంటివాడు ?

జ: గోవిందుడు చాలా తెలివైనవాడు.

2) గోవిందుడిని తండ్రి ఎందుకు పరీక్షించాలని అనుకున్నాడు?

జ: గోవిందుడిని అందరు తండ్రి ఎదుట పొగడడంతో గోవిందుని పరీక్షించాలని తండ్రి అనుకున్నాడు.

3) గోవిందుడికి అతని తండ్రి చెప్పిన పని ఏమిటి?

జ: గోవిందుడిని ప్రక్క ఊరికి వెళ్ళి స్నేహితుడు ఇచ్చిన పెట్టెని తెమ్మని గోవిందునితో అతని తండ్రి చెప్పాడు.

4) అడవి మార్గంలో గోవిందుడు వెళుతుండగా ఏమి జరిగింది?

జ: గోవిందుడు అడవి మార్గంలో వెళుతుండగా ఒక్కసారిగా జంతువులన్ని భయంకరంగా అరవసాగాయి. ఆ అరుపులకు గోవిందుడు చాలా భయపడ్డాడు. ఇంతలో జంతువులన్ని ఒక్కసారిగా పరుగులు పెట్టసాగాయి. వాటి పరుగులు చూసి గోవిందుడు భయపడ్డాడు.

5) "సమయస్ఫూర్తి" అంటే ఏమిటి? ఒక వ్యాక్యంలో వ్రాయండి?

జ: "సమయస్ఫూర్తి" అంటే సమయానికి తగినట్లుగా ప్రవర్తించడం.

**పేజీ నెం.23**

## IV. పదజాలం

### అ) వ్యతిరేక పదాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) | బాధ × సంతోషం | | 6) | అనుమానించడం × గౌరవించడం | |
| 2) | గెలుపు × ఓటమి | | 7) | పల్లె × పట్నం | |
| 3) | విజయం × అపజయం | | 8) | పొగడడం × తిట్టడం | |
| 4) | సంతోషం × విచారం | | 9) | దగ్గర × దూరం | |
| 5) | జాగ్రత్త × అజాగ్రత్త | | 10) | తెలివైనవాడు × తెలివితక్కువవాడు | |

### ఆ) వచనాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) | తండ్రి | తండ్రులు | 6) | తీగ | తీగలు |
| 2) | సోదరుడు | సోదరులు | 7) | గుంట | గుంటలు |
| 3) | కొడుకు | కొడుకులు | 8) | స్నేహితుడు | స్నేహితులు |
| 4) | కోరిక | కోరికలు | 9) | గుర్తు | గుర్తులు |
| 5) | పెట్టె | పెట్టెలు | 10) | చెట్టు | చెట్లు |

### ఇ) ఖాళీలు పూరించండి.

1) రామాపురం 2) తూచా తప్పకుండా 3) తెలివిని

4) మనసు స్థిమిత, నిదానంగా 5) పెట్టెను

### ఈ) సొంత వాక్యాలు

1) ఎగతాళి : గోపి స్నేహితులను ఎగతాళి చేస్తాడు.

2) స్నేహితులు : స్నేహితులు ఆపదలో ఆదుకుంటారు.

3) జాగ్రత్త : పిల్లలు బయట ఆడేటప్పుడు తగిన జాగ్రత్తలు చెప్పాలి.

4) విలువైన : బంగారు నగలు చాలా విలువైనవి.

5) ఓడిపోవడం : గిరిజ పరుగుపందెం ఆటలో ఓడిపోయింది.

**పేజీ నెం.24**

## ఉ) ప్రకృతి - వికృతిలు

| | | | |
|---|---|---|---|
| 1) అన్ని | - అన్నియు | 5) గుణము | - గానము |
| 2) ఆశ్చర్యము | - అచ్చెరువు | 6) ధాత | - ధాత్రి |
| 3) ఖడ్గము | - కడిగము | 7) నీరము | - నీరమ |
| 4) గౌరవము | - గారవము | 8) ప్రాణము | - పానము |

## ఋ) ఖాళీలు పూరించండి.

1) అడవిమార్గంలో నడవసాగాడు

2) భయంకరంగా అరవసాగాయి

3) చాలా భయపడ్డాడు

4) గాండ్రింపు

5) పరుగు లంకించుకుంటు

6) గుంటలో పడిపోయాడు.

## VI. ప్రాజెక్ట్ పని

**1) గోవిందుడు లాంటి వ్యక్తి గురించి 10 వాక్యాలు వ్రాయండి.**

జ: మురళీధర్ అనే నా స్నేహితుడంటే నాకు చాలా ఇష్టం. మురళీధర్ బడికి వెళ్ళి చదువుకునే వాడు కాదు. కాని ఎదుటివారి కష్టాన్ని గుర్తించి సాయం చేసేవాడు. మురళీధర్ చిన్న పిల్లవాడైనప్పటికి అతని మంచి ప్రవర్తనను చూసి చాలామంది మెచ్చుకునేవారు. జంతువులను ఎంతో దయతో చూసేవాడు. తల్లి, తండ్రి కూలిపనికి వెళ్ళేవారు. మురళీధర్ ఇంట్లో ఉండి చెల్లిని, తమ్ముడిని చూసుకునేవాడు. వాళ్ళ ఇంటి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో కూరగాయల చెట్లు, పూల చెట్లు వేసి పెంచసాగాడు. తల్లి తండ్రి ఇల్లు చేరే సమయానికి వంట చేసి ఉంచేవాడు. చెల్లికి, తమ్ముడికి తినిపించేవాడు. ఇల్లంతా శుభ్రం చేసేవాడు. పండిన కూరలు, పూలు పక్క ఇళ్ళవాళ్లకి అమ్మి వాళ్ళిచ్చిన డబ్బులు అమ్మకి

ఇచ్చేవాడు. నా పాత పుస్తకాలు తీసుకొని చదవడం, వ్రాయడం కూడా నేర్చుకున్నాడు. మా స్నేహితుల మధ్య మంచి పిల్లవాడిగా పేరు తెచ్చుకున్నాడు. నాకు నా స్నేహితుడంటే చాలా ఇష్టం.

## పేజీ నెం.25

**అ) సొంత వాక్యాలు**

1) మెదడు మోకాళ్ళలో ఉండడం : (విషయాన్ని సరిగ్గా అర్థం చేసుకోకపోవడం)

జ: రాముని టీచరు నీ మెదడు మోకాళ్ళలో ఉందా? ఎన్ని సార్లు చెప్పినా నీకు లెక్కలు అర్థం కావడం లేదు అని అన్నది.

2) పుండు మీద కారం జల్లడం : (కోపంగా మళ్ళీ మళ్ళీ తిట్టడం)

జ: టీచరు గిరిజకి తక్కువ మార్కులు వచ్చాయని తరగతిలో అందరి మధ్య గట్టిగా తిట్టింది. శ్రీను గిరిజ వాళ్ళ అమ్మతో గిరిజని టీచర్ తిట్టిందని చెప్పాడు. గిరిజని వాళ్ళ అమ్మ కోపంతో గిరిజని బాగా తిట్టి కొట్టింది. గిరిజకి పుండు మీద కారం జల్లినట్లుగా శ్రీను చేసాడని గిరిజ చాలా బాధపడింది.

3) ఉతికి ఆరవేయడం : (బాగా తిట్టడం)

జ: పని సరిగా చేయలేదని మేనేజర్ రాహుల్‌ని ఉతికి ఆరవేసాడు.

4) ఇల్లు పీకి పందిరేయడం : (అల్లరి చేయడం)

జ: గోపి, రాము సెలవులలో అమ్మమ్మ గారి ఇంటికి వెళ్ళారు. గోపి వాళ్ళ అమ్మమ్మ ఇల్లు పీకి పందిరేయొద్దని గట్టిగా తిట్టింది.

5) అగ్గి మీద గుగ్గిలం : (కోపాన్ని ఇంకా పెంచడం)

జ: రవికి ప్రమోషన్ రాలేదని బాధపడసాగాడు. మురళీ వచ్చి తనకి ప్రమోషన్ వచ్చిందని చెప్పడంతో కోపం ఆపుకోలేక అగ్గి మీద గుగ్గిలం అయ్యాడు.

## పేజీ నెం.26

**అ) ఈ క్రింది జాతీయాలకు అర్థం వ్రాసి, సొంతమాటలలో వ్రాయండి.**

1) అగ్గి బుగ్గవుట : (చాలా కోపంగా ఉండడం)

జ: క్రికెట్ ఆటలో ఓడిపోవడంతో రాజు అగ్గి బుగ్గయినాడు.

2) కాకి గోల : (అందరూ ఒకేసారి మాట్లాడడం)

జ: తరగతిలో అందరూ మాట్లాడుతూ గోల చేయడంతో టీచర్ వచ్చి కాకి గోల ఆపమని గట్టిగా అరిచింది.

3) చంద్రునికో నూలుపోగు : (పెద్ద విషయానికి చిన్న సాయం)

జ: మురళీ వరద బాధితులకి తాను దాచుకున్న వంద రూపాయలు సాయం చేసాడు.

4) కొంగు బంగారం : (శాశ్వతమైన అదృష్టం)

జ: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించడం ప్రజలకి కొంగు బంగారం అయ్యింది.

5) అరటిపండు ఒలిచినట్లు : (అర్థమయ్యేలాగ చెప్పడం)

జ: శాంతకి వాళ్ళ టీచర్ అరటిపండు ఒలిచిపెట్టినట్లుగా లెక్కలు చెప్పింది.

**ఆ) పదాలు విడదీయండి.**

1) రామాలయం = రామ + ఆలయం

2) గాలిగోపురం = గాలి + గోపురం

3) వీధిబడి = వీధి + బడి

4) నేనిప్పుడు = నేను + ఇప్పుడు

5) అల్లరిమూక = అల్లరి + మూక (పిల్లలు)

**ఇ) అర్థాలు**

1) సంతోషం = ఆనందం

2) సమయస్ఫూర్తి = సమయానికి తగినట్లు

3) ఉత్తమమైన = గొప్పనైన

4) జాగ్రత్తగా = క్షేమంగా

5) ఆపదలు = సమస్యలు

**పేజీ నెం.32**

**III. స్వీయ రచన**

**అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) అమరావతిలో ఉన్న విద్యాపీఠము పేరు ఏమిటి?

జ: అమరావతిలో ఉన్న విద్యాపీఠమును “ధాన్యకటక విద్యాపీఠము” అని పిలుస్తారు.

2) "ధాన్య కటకము" అని దేనిని అంటారు?

జ: అమరావతిలో శాతవాహనులు శత్రుదుర్భేధ్యమగు ఒక గొప్ప దుర్గమును నిర్మించారు. దీనిని ధాన్యకటకమని పిలుస్తారు.

3) ధాన్యకటక విద్యాపీఠమును గూర్చి వివరించండి?

జ: శాతవాహనులు అమరావతిలో ఒక గొప్ప విద్యాలయాన్ని నిర్మించారు. దీనిని "ధాన్యకటక విద్యాపీఠము" అని పిలుస్తారు. ఈ విద్యాపీఠము దక్షిణ భారతము అంతటికి విద్యాకేంద్రము. ఈ కళాశాలలో చతుష్షష్టి కళలను నేర్పుతారు. విద్యార్థులు తమకు నచ్చిన కళను అభ్యసించవచ్చును. విదేశాల నుంచి కూడా విద్యార్థులు వచ్చి ఇక్కడ విద్యనభ్యసిస్తారు. శాతవాహనుల కాలంలో ఈ విద్యాపీఠము చాలా పేరు ప్రఖ్యాతులను పొందింది.

4) అమరావతిని ఏఏ పేర్లతో పిలుస్తారు?

జ: క్రీ.పూ. అమరావతిని ఆంధ్రనాగేరి, ఉదుంబరావతి మరియు ధాన్యకటకము అనే పేర్లతో పిలుస్తారు.

5) అమరావతికి ఉన్న మరో పేరు ఏమిటి?

జ: అమరావతిని "దేవుని నివాసం" అని కూడా పిలుస్తారు.

6) శతాబ్దము అనగా ఎన్ని సంవత్సరాలు?

జ: శతాబ్దము అనగా వంద సంవత్సరాలు.

7) అమరావతికి ఎన్ని సంవత్సరాల చరిత్ర ఉంది? ఇది దేనికి రాజధాని?

జ: అమరావతికి 2000 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉన్నది. ఆంధ్ర రాష్ట్రానికి రాజధాని.

8) అమరావతిలో చూడదగిన ప్రదేశాలను గూర్చి వ్రాయండి?

జ: అమరావతిలో ధాన్యకటక విద్యాపీఠము, అమరావతి స్థూపము, గొప్పదైన బౌద్ధ పండితుల అవశేషాలు, బౌద్ధుని జీవిత చరిత్ర, బోధనలు మరియు శివుని పుణ్యక్షేత్రం అయిన అమరేశ్వరాలయం చూడదగిన ప్రదేశాలని చెప్పవచ్చును.

**పేజీ నెం.33**

**IV. పదజాలం**

**అ) వ్యతిరేక పదాలు**

| | | | |
|---|---|---|---|
| 1) పురాతనం | × నవీనం | 4) గొప్ప | × పేద |
| 2) పవిత్రము | × అపవిత్రము | 5) విదేశం | × స్వదేశం |
| 3) నేడు | × రేపు | 6) విద్య | × అవిద్య |

### ఆ) పర్యాయ పదాలు

1) గొంతు = కంఠము, స్వరము, గళము

2) చింత = దుఃఖము, బాధ

3) జ్ఞానం = తెలివి, అవగాహన, ఎరుక

4) తలుపు = ద్వారము, కవాటము

5) తోట = ఉద్యానవనము, వనము

6) నెయ్యి = ఘృతము, హవిస్సు, ఆజ్యము

7) పుస్తకం = గ్రంథము, పొత్తము

### ఇ) ఖాళీలు పూరించండి.

1) చతుష్షష్టి

2) శ్రీ రాజవాసిరెడ్డి వెంకటాద్రి

3) చరిత్ర, విభిన్న సంస్కృతి

4) బౌద్ధమత

5) గౌతమబుద్ధుని

6) పునర్ వైభవమును

### ఈ) పదాలు విడదీయండి.

1) చిత్రాంగుడు = చిత్ర + అంగుడు

2) తరుముతుండగా = తరుముతూ + ఉండగా

3) ప్రాణములైన = ప్రాణములు + అయిన

4) దేవాలయం = దేవ + ఆలయం

5) కవీంద్రుడు = కవి + ఇంద్రుడు

6) గురోపదేశము = గురువు + ఉపదేశము

7) గజేంద్ర = గజ + ఇంద్ర

8) సూర్యోదయం = సూర్యుడు + ఉదయం

9) దేవర్షి = దేవుడు + ఋషి

10) శిథిలమైన = శిథిలము + అయిన

### ఉ) సొంత వాక్యాలు

1) విద్యాపీఠము : కృష్ణ విద్యాపీఠానికి విద్యనభ్యసించడానికి వెళ్ళాడు.

2) ప్రాణము : పిల్లల కోసం తల్లి ప్రాణాలను ఇస్తుంది.

3) ప్రదేశాలు : ఎండ వేడికి తట్టుకోలేక ప్రజలు చల్ల ప్రదేశాలకి వెళతారు.

4) వైభవము : అమరావతి పూర్వవైభవాన్ని పొందింది.

5) చరిత్ర : తాజ్‌మహల్‌కి గొప్ప చరిత్ర ఉన్నది.

## V. సృజనాత్మకత

**1) అమరావతిలో బౌద్ధ మత ప్రచారాన్ని వివరించండి?**

జ: అమరావతి నగరానికి గొప్ప చరిత్ర ఉన్నది. పురాతన పుణ్యక్షేత్రాలను కలిగి ఉన్నది. ఇక్కడ శాతవాహనులు శత్రు దుర్భేద్యమగు ఒక గొప్ప దుర్గమును నిర్మించారు. దీనిని ధాన్యకటకమని పిలుస్తారు. శాతవాహనుల కాలంలో బౌద్ధమత ప్రాచుర్యం ఎక్కువగా ఉంది. అమరావతిలో ఒక స్థూపం ఉంది. ఇది బౌద్ధ స్మారకం, గొప్ప బౌద్ధ పండితుల మరియు ఆలోచనాపరుల అవశేషాలను కలిగి ఉంది. ఈ శిథిలమైన అవశేషాలు గౌతమ బుద్ధుని జీవిత చరిత్ర మరియు బోధనలు వర్ణిస్తాయి. వీటిని గమనిస్తే గౌతమబుద్ధుని మత ప్రచారం ఎక్కువగా అమరావతిలో జరిగిందని తెలుసుకోవచ్చును.

## పేజీ నెం.36

**అ) విభక్తులకు ప్రత్యయాలు వ్రాయండి.**

1) ప్రథమా విభక్తి : డు, ము, వు, లు

2) తృతీయ విభక్తి : చేతన్, చేన్, తోడన్, తోన్

3) పంచమ విభక్తి : వలనన్, కంటెన్, పట్టి

4) షష్ఠి విభక్తి : కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్

5) చతుర్థీ విభక్తి : కొరకున్, కై

**ఆ) అర్థాలు**

1) శిల్పావశేషాలు = పగిలిన శిల్పంలోని విరిగిన ముక్కలు

2) విభిన్న = భిన్నమైన, వివిధ రకాలు

3) నివాసం = చోటు, స్థలం

4) శతాబ్ధం = నూరు సంవత్సరాల

5) అభ్యసించడం = నేర్చుకోవడం

**ఇ) పదాలను సరిచేసి వ్రాయండి.**

1) తంద్ధబౌమ = బౌద్ధమతం

2) కంటధాన్యక = ధాన్యకటకం

3) తివరాఅమ = అమరావతి

4) లుపాస్థూ = స్థూపాలు

**ఈ) పదాలు విడదీసి వ్రాయండి.**

1) దినదినాభివృద్ధి = దినదిన + అభివృద్ధి

2) విద్యాకేంద్రము = విద్య + కేంద్రము

3) పుణ్యక్షేత్రాలు = పుణ్య + క్షేత్రాలు

4) సూర్యోదయము = సూర్యుడు + ఉదయము

5) గురోపదేశము = గురువు + ఉపదేశము

## పేజీ నెం.40

**III. స్వీయ రచన**

**అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) గురువు లేని సమయంలో ప్రహ్లాదుడు ఆశ్రమంలో ఏమి చేసేవాడు?

జ: గురువు లేని సమయంలో ప్రహ్లాదుడు మిగిలిన రాక్షస బాలురను ప్రోగుచేసి వారిచే హరినామ స్మరణ చేయించసాగెను.

2) "హరినామ స్మరణను" ఎవరు విడువలేదు?

జ: "హరినామ స్మరణ"ను ప్రహ్లాదుడు విడువలేదు.

3) శ్రీ మహావిష్ణువు హిరణ్యకశిపుడిని ఏ విధంగా సంహరించాడు?

జ: శ్రీ మహావిష్ణువు పగలు, రాత్రి కాని సంధ్యాసమయంలో, మానవ శరీరము, జంతువు శరీరము కాని నృసింహావతార రూపములో, ఏ ఆయుధము లేకుండా తన వాడి అయిన గోళ్ళతో హిరణ్యకశిపుని సంహరించెను.

4) ప్రహ్లాదుడు ఎవరి భక్తుడు? అతని తండ్రి పేరు ఏమిటి?

జ: ప్రహ్లాదుడు శ్రీహరి భక్తుడు. అతని తండ్రి హిరణ్యకశిపుడు.

5) బ్రహ్మ హిరణ్యకశిపునికి ప్రసాదించిన వరం ఏమిటి?

జ: బ్రహ్మ హిరణ్యకశిపునికి ఇంట గాని, బయటకాని, భూమి మీద కాని, ఆకాశంలో గాని, రాత్రి గాని, పగలు గాని, దేవతల చేత గాని, రాక్షసుల చేత గాని, మనుషుల చేత గాని చంపబడకుండా ఉండే వరాన్ని ప్రసాదించాడు.

## పేజీ నెం.41

### IV. పదజాలం

### అ) వ్యతిరేక పదాలు

1) దానవులు × దేవతలు    2) భూమి × ఆకాశం

3) సోదరుడు × సోదరి    4) పెద్ద × చిన్న

### ఆ) వచనాలు

1) వరము – వరములు    2) దేవత – దేవతలు

3) గురువు – గురువులు    4) ఆశ్రమం – ఆశ్రమాలు

5) పాము – పాములు    6) పరీక్ష – పరీక్షలు

### ఇ) ఖాళీలు పూరించండి.

1) శ్రీహరి    2) హిరణ్యకశిపునికి    3) శ్రీహరి

4) హరినామ    5) మర్మమెల్ల

### ఈ) సొంత వాక్యాలు

1) శిష్యులు : శిష్యులు ఆశ్రమంలో గురువు వద్ద విద్యనభ్యసిస్తారు.

2) నారదుడు : నారదుడు గర్భవతి అయిన లీలావతికి విష్ణువును గూర్చి భక్తితత్వాన్ని బోధించెను.

3) విద్య : జ్ఞానాన్ని పొందడానికి విద్య ప్రతి ఒక్కరికి అవసరం.

4) సేదతీరడం : ఏనుగులు నీటిలో ఆడి కొంత సేద తీరతాయి.

5) జపము : మునులు భగవంతుని నామాన్ని జపం చేస్తారు.

## పేజీ నెం.42

### ఉ) ప్రకృతి - వికృతి

1) రాజు = ఱేడు    2) బ్రాహ్మణుడు = బాపడు

3) గుణము = గుణము    4) ఆశ్చర్యము = అచ్చెరువు

5) స్వామి = సామి    6) గృహము = గీము

## ఊ) పర్యాయ పదాలు

1) గొంతు = కంఠము, గళము
2) చీకటి = తమస్సు, అంధకారము
3) జ్ఞానం = తెలివి, ఎరుక
4) జెండా = పతాకము, కేతనము
5) తేనె = మధువు, క్షౌద్రము

## V. సృజనాత్మకత

**1) రాక్షస రాజైన హిరణ్యకశిపుని గురించి అభిప్రాయాన్ని వివరించండి?**

జ: హిరణ్యకశిపుడు రాక్షస రాజు. ఇతను తన సోదరుడైన హిరణ్యాక్షుడు శ్రీహరి చేతిలో మరణించాడని తెలుసుకుని శ్రీహరిని మట్టుపెట్టాలని నిర్ణయించుకుంటాడు. శ్రీహరిని మట్టుపెట్టడానికి చాలా శక్తులు కావాలి కనుక బ్రహ్మ కోసమై ఘోర తపస్సుని గావించెను. బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై వరమును కోరుకోమనెను. దాంతో రాక్షస రాజు తనను ఇంట గాని, బయట గాని, నేల మీద కాని, ఆకాశంలో గాని, రాత్రి గాని, పగలు గాని, దేవ దానవ మనుషుల చేత గాని చంపబడకుండా ఉండే వరాన్ని కోరుకుంటాడు. బ్రహ్మ వరాన్ని ప్రసాదిస్తాడు. తనకు ఇక తిరుగులేదని, తనకు మరణం లేదని విర్రవీగుతూ దేవతలని, ఋషులను అనేక విధాలుగా బాధించసాగెను. తనకున్న శక్తులకి గర్వంతో విర్రవీగుతూ, చివరికి తన కుమారుడైన ప్రహ్లాదుని వలన నరసింహాస్వామి చేతిలో ఘోరంగా చంపబడతాడు.

### పేజీ నెం.44

## అ) జాతీయాలతో వాక్యాలు వ్రాయండి.

1) పక్కలో బల్లెం : మురళి ఎప్పుడూ విసిగిస్తున్న రవిని చూసి వీడు నా పక్కలో బల్లెంలా ఉన్నాడని బాధపడతాడు.

2) కరువులో నీరు కదలకుండా : రాముడి మీద ప్రేమతో వాళ్ళమ్మ కడుపులో నీరు కదలకుండా చూడసాగింది. రాము తల్లి జాగ్రత్తగా చూడడంతో సుఖసంతోషాలతో జీవించసాగాడు.

3) కడుపులో ఎలుకలు పరిగెత్తడం : విపరీతమైన ఆకలి వేస్తుంటే కడుపులో ఎలుకలు పరిగెడుతున్నాయని అంటారు.

4) అగ్ని పరీక్ష : సీతకి పరీక్షలలో విజయం సాధించడం ఒక అగ్ని పరీక్షలా ఉంది.

**ఆ) పదాలు విడదీసి వ్రాయండి.**

1) విద్యార్థులు - విద్య + అర్థులు

2) తరుముతుండగా - తరుముతు + ఉండగా

3) నువ్వెందుకు - నువ్వు + ఎందుకు

4) దానమిచ్చిన - దానము + ఇచ్చిన

5) మరియొకడు - మరి + ఒకడు

6) పాడియావు - పాడి + ఆవు

**ఇ) విభక్తులకి గీత గీయండి.**

1) రమ కుక్క పిల్లను చూసెను.

2) వాణి పూజ కొరకు పూలు తెచ్చింది.

3) ఆయనను ఒప్పించలేకపోయాను.

4) గోపి గురువు గారితో దెబ్బలు తిన్నాడు.

5) గీత జామకాయ కోసం చెట్టు ఎక్కెను.

6) గోపి వానలో తడిసాడు.

**ఈ) వ్యతిరేక పదాలు వ్రాయండి.**

1) లోపల × బయట

2) తెల్లని × నల్లని

3) మొదలు × చివర

4) మంచి × చెడు

5) చిన్నది × పెద్దది

6) సోదరుడు × సోదరి

## పేజీ నెం.50

**II.**

**ఆ) ప్రశ్నలు**

1) ఎవరు చెట్టు కొమ్మల మధ్య చిక్కుకున్నారు?

2) పిల్లి రాము చేతిని ఎందుకు గీరింది?

3) సోము రాముతో ఏమని అన్నాడు?

4) మనిషి నైజం ఏమిటి?

5) స్నేహితుల పేర్లు ఏమిటి?

## పేజీ నెం.51

**III. స్వీయ రచన**

**అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) ఈ పాఠంలో ఎన్ని పరిశ్రమల గురించి చెప్పారు? వాటి పేర్లు ఏమిటి?

జ: ఈ పాఠంలో ఐదు పరిశ్రమల గూర్చి తెలిపారు. అవి : కాగితపు పరిశ్రమ, వస్త్ర పరిశ్రమ, ప్లాస్టిక్ పరిశ్రమ, ఇనుము–ఉక్కు పరిశ్రమ మరియు సిమెంట్ తయారీ పరిశ్రమ.

2) కాగితం పరిశ్రమను గూర్చి వివరించండి?

జ: కాగితం తయారికి వెదురు, చెట్టు బెరడు, గడ్డి మొదలగునవి అవసరం అవుతాయి. వీటన్నింటిని చిన్న చిన్న ముక్కలుగా చేసి పెద్ద పెద్ద తొట్టెలలో వేసి లవణ పదార్థాలు కలిపి కొన్ని రోజుల పాటు ఊరపెడతారు. తరువాత దానిని మెత్తగా రుబ్బుతారు. రుబ్బిన పదార్థాన్ని మురికిపోయేటట్లుగా కడిగి వేరే తొట్టిలో మరికొన్ని రోజులు నానబెడతారు. బాగా నానిన తరువాత దానిని ఉడకబెట్టి, గంజిని చిక్కగా తయారుచేస్తారు. ఆ గంజిని కంబళ్ళ మీద కాని వస్త్రాల మీద కాని పలుచగా పోస్తారు. వాటిని ఆరబెడతారు. తరువాత నిదానంగా ఊడదీస్తే సన్నని కాగితం తయారవుతుంది. ఇది గరుకుగా ఉంటుంది. గురుకుదనం పోవడానికి ఉడకబెట్టిన చింతగింజల జిగురు గాని, మరే ఇతర జిగురు పదార్థం గాని దానిపై పూస్తారు. అప్పుడది మృదువుగా ఉండి రాయడానికి వీలుగా ఉంటుంది. యంత్రాలు రాకమునుపు కాగితం పరిశ్రమ కుటీర పరిశ్రమగా ఉండేది. ప్రస్తుతం పెద్ద పెద్ద యంత్రాలతో అతి తొందరగా కాగితాలను తయారుచేయగలుగుతున్నారు.

3) ప్లాస్టిక్ వల్ల నష్టాలు ఏమిటి?

జ: ప్లాస్టిక్ భూమిలో కలిసిపోదు. ఎన్ని సంవత్సరాలైనా అలాగే ఉంటుంది. ప్లాస్టిక్‌లో కెమికల్ ఉండడం వల్ల భూసారం తగ్గిపోతుంది. అంతేకాకుండా మానవులు ఆహార పదార్థాలను కవర్లలో పెట్టి పడేస్తున్నారు. జంతువులు ఆ కవర్లతో సహా తినేస్తున్నాయి. అవి జంతువుల ప్రాణాలకు ముప్పు. మిలియన్ల పక్షులు, సముద్ర జీవులు, ఎన్నో ఆవులు, మేకలు ఈ ప్లాస్టిక్ కవర్లు తినడం వల్ల చనిపోతున్నాయి. మానవులు ఈ ప్లాస్టిక్ కవర్లలోని పదార్థాలు తినడం వల్ల చర్మ వ్యాధులు మరియు క్యాన్సర్ వ్యాధి వస్తుంది.

4) ప్లాస్టిక్‌లో తయారయ్యే వస్తువుల పేర్లు (5) వ్రాయండి.

జ: ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ కుర్చీలు, ప్లాస్టిక్ బొమ్మలు, ప్లాస్టిక్ సంచులు.

5) సిమెంట్‌ను ఎలా తయారు చేస్తారు?

జ: సిమెంట్ ఫ్యాక్టరీలో సిమెంట్ తయారికి అవసరమైన సున్నపురాయి, బంకమన్ను, ఇసుక వంటి పదార్థాలను క్వారీలలో నుంచి తవ్వి తీస్తారు. వాటిని గ్రైండర్‌లో వేసి మెత్తని పొడిని చేస్తారు. దీనిని "రా మెటీరియల్" అని అంటారు. ఈ మెత్తని మిశ్రమాన్ని రోటరీ సిలెండర్‌లోకి పంపుతారు. 1450 డిగ్రీలకంటే ఎక్కువగా వేడి చేస్తారు. అలా వేడి చేయడం వల్ల "క్లింకర్" అనే చిన్న గోళీలుగా మారుతుంది. వీటిని చల్లార్చి ఇతర అదనపు పదార్థాలు కలిపి సిమెంట్ గ్రైండర్‌లలో వేసి చాలా మెత్తని పొడిగా మారుస్తారు. చివరికి తయారైన సిమెంట్‌ను ప్యాక్ చేసి అవసరమైన ప్రదేశాలకి రవాణా చేస్తారు.

## IV. పదజాలం

### అ) వ్యతిరేక పదాలు

1) ఉపయోగం × నిరుపయోగం    2) తగ్గడం × పెరగడం

3) అపరిశుభ్రం × శుభ్రం    4) మెత్తగా × గట్టిగా

5) పలుచగా × లావుగా    6) వేడిగా × చల్లగా

### ఆ) వచనాలు

1) వ్యాధి - వ్యాధులు    2) పదార్థం - పదార్థాలు

3) వంటకం - వంటకాలు    4) వస్త్రం - వస్త్రాలు

5) వస్తువు - వస్తువులు    6) మగ్గం - మగ్గాలు

7) ప్రాంతం - ప్రాంతాలు    8) రాట్నం - రాట్నాలు

9) దారం - దారాలు    10) పదార్థము - పదార్థములు

## పేజీ నెం.52

**ఇ) పర్యాయ పదాలు**

1) గృహము = ఇల్లు, సదనం

2) చెట్టు = వృక్షము, తరువు

3) ఆనందం = సంతోషం, హర్షం

4) వేగంగా = తొందరగా, త్వరగా

5) అడుగు = పాదం, చరణం

**ఈ) సొంత వాక్యాలు**

1) పరిశ్రమ : పరిశ్రమలో వస్తువులు తయారు చేస్తారు.

2) వస్త్రాలు : పట్టు వస్త్రాలు పూజలు చేసేటప్పుడు ధరిస్తారు.

3) పనివారు : పనివారికి పనికి తగ్గ ప్రతిఫలం ఇవ్వాలి.

4) మగ్గం : చేనేత కార్మికులు మగ్గం మీద బట్టలు నేస్తారు.

**ఉ) ప్రకృతి - వికృతి**

| | | | |
|---|---|---|---|
| 1) కన్య | = కన్నె | 2) ఆశ్చర్యము | = అచ్చెరువు |
| 3) కృష్ణుడు | = కన్నడు | 4) గౌరవము | = గారవము |
| 5) గృహము | = గీము | | |

**V. సృజనాత్మకత**

**1) కాగితం పరిశ్రమను గూర్చి తెలుసుకున్నారు కద! మీకు తెలిసిన మరొక పరిశ్రమను గూర్చి వ్రాయండి?**

జ: గాజు (గ్లాస్) తయారీ అనేది సిలికా ఇసుక, సోడా యాష్, మరియు సున్నపురాయి వంటి ముడి పదార్థాలను అధిక ఉష్ణోగ్రత వద్ద కరిగించి, కావలసిన ఆకారంలోకి మార్చే ఒక క్రమబద్ధమైన ప్రక్రియ. ఈ తయారీ ప్రక్రియలో ముఖ్యమైన దశలు ఇక్కడ ఉన్నాయి:

**గ్లాస్ తయారీ దశలుముడి పదార్థాల మిశ్రమం :** గాజు తయారీకి ప్రధానంగా ఇసుక (75%), సోడా యాష్, మరియు సున్నపురాయి అవసరం. వీటితో పాటు గాజుకు రంగు లేదా నిర్దిష్ట లక్షణాలు ఇవ్వడానికి ఇతర రసాయనాలను కలుపుతారు.

**కరిగించడం :** ఈ మిశ్రమాన్ని ఒక పెద్ద ఫర్నేస్ (భట్టీ)లో ఉంచి 1500°C నుండి 1700°C వరకు వేడి చేస్తారు. దీనివల్ల ముడి పదార్థాలు అన్నీ కలిసి ద్రవ రూపంలోకి మారుతాయి.

**ఆకృతి ఇవ్వడం :** కరిగిన ద్రవాన్ని కావలసిన ఉత్పత్తులుగా మారుస్తారు.

**ఫ్లోట్ గ్లాస్ పద్ధతి :** ద్రవ గాజును కరిగిన టిన్ (తగరం) లోనికి పంపి ఫ్లాట్ గ్లాస్ షీట్లను తయారు చేస్తారు.గ్లాస్ బ్లోయింగ్: గాజు సీసాలు లేదా పాత్రలు తయారు చేయడానికి అచ్చులలో గాలిని పంపి ఆకృతిని ఇస్తారు.

**ఎనియలింగ్ :** గాజు పగలకుండా ఉండేందుకు దానిని 'ఎనియలింగ్ లీడర్' అనే ప్రత్యేక పొయ్యిలో నెమ్మదిగా చల్లబరుస్తారు.

**చివరి మెరుగులు :** గాజును చల్లార్చిన తర్వాత కటింగ్, పాలిషింగ్, లేదా కోటింగ్ వంటి పనులు చేసి తుది ఉత్పత్తిని సిద్ధం చేస్తారు.

## పేజీ నెం.54

**అ) విభక్తులు వ్రాయండి.**

1) పువ్వ<u>లు</u> అందంగా ఉన్నాయి - ప్రథమా విభక్తి
2) రాము <u>కోసం</u> నేను వచ్చాను - చతుర్థి విభక్తి
3) పిల్లి <u>గురించి</u> ఐదు వాక్యాలు వ్రాయండి - ద్వితీయ విభక్తి
4) మనం అసత్యము<u>ను</u> పలుకరాదు - ద్వితీయ విభక్తి

**ఆ) పర్యాయ పదాలు**

1) చెట్టు = వృక్షము, తరువు
2) వ్యాధి = రోగము, జబ్బు
3) నీరు = జలము, ఉదకము

**ఇ) వచనాలు**

1) మానవుడు - మానవులు
2) వృక్షము - వృక్షములు
3) ఆలయం - ఆలయాలు
4) కర్మాగారం - కర్మాగారాలు
5) విద్యార్థి - విద్యార్థులు
6) సముద్రం - సముద్రాలు

**ఈ) ఖాళీలు పూరించండి.**

1) సాయంత్రం 2) చేను 3) జంతువుల
4) పని 5) కాలి

## పేజీ నెం.59

**II.**

**అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) దుర్గాబాయి ఎప్పుడు, ఎక్కడ జన్మించింది? ఆమె తల్లిదండ్రులు ఎవరు?

జ: దుర్గాబాయి 1909లో రాజమండ్రిలో జన్మించింది. ఆమె తల్లి కృష్ణవేణమ్మ, తండ్రి రామారావు.

2) దుర్గాబాయి ఏ వయస్సులో విరాళాలు సేకరించి ఎవరికి అందజేసింది?

జ: దుర్గాబాయి ఏడేళ్ళ వయసులో విరాళాలు సేకరించి గాంధీ గారికి అందజేసింది.

3) దుర్గాబాయిని ఎవరు ఎందుకు ప్రశంసించారు?

జ: దుర్గాబాయి టికెట్ లేని కారణంగా కాంగ్రెస్ సభలకు హాజరైన నెహ్రూని లోనికి అనుమతించలేదు. కర్తవ్య నిర్వహణను సజావుగా పాటిస్తున్న కారణాన నెహ్రూ దుర్గాబాయిని అభినందించారు.

4) దుర్గాబాయి ఏయే దురాచారాలపై పోరాడింది?

జ: దుర్గాబాయి బాల్య వివాహాలు మరియు వరకట్న దురాచారాలపై పోరాడింది.

5) దుర్గాబాయి ప్రారంభించిన పత్రిక, ఆమె నాయకత్వ బాధ్యతను నిర్వహించిన పత్రిక పేరును తెలపండి?

జ: దుర్గాబాయి ఆంధ్ర మహిళా పత్రికను ప్రారంభించి, దాని సంపాదకత్వ బాధ్యతలను నిర్వహించింది.

**III. స్వీయ రచన**

**అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) ప్రతిరోజు మల్లన్న ఎక్కడికి వెళ్ళి ఏమి చేసేవాడు?

జ: ప్రతిరోజు మల్లన్న సంతకు వెళ్ళి కట్టెలు అమ్మేవాడు.

2) కోమటిశెట్టి ఎటువంటి వాడు? మల్లన్న జరగండి, జరగండి అని అరిస్తే శెట్టి ఎందుకు దారి ఇవ్వలేదు?

జ: కొమటిశెట్టి డబ్బు ఉందని చాలా పొగరుగా ఉండేవాడు. మల్లన్న జరగండి, జరగండి అన్న అరుపులు విని ఒక కట్టెలు కొట్టేవాడు తనని పక్కకి జరగమనడమేమిటి అని అనుకుని పొగరుతో మల్లన్నకి కోమటిశెట్టి దారి ఇవ్వలేదు.

3) కోమటిశెట్టి మల్లన్నను ఎక్కడికి తీసుకుని వెళ్ళాడు?

జ: కోమటిశెట్టి మల్లన్నను న్యాయం కోసం రాజు గారి అస్థానానికి తీసుకుని వెళ్ళాడు.

4) కోమటిశెట్టిని పరిశీలించి చూసిన రాజుగారికి ఏమి తెలిసింది?

జ: డబ్బు వల్ల వచ్చిన పొగరుతో, తనకన్నా గొప్పవాడు లేడన్న భావనతో కోమటిశెట్టి ఉన్నాడని రాజు గారు తెలుసుకున్నారు.

5) మల్లన్నను గూర్చి వివరించండి?

జ: మల్లన్న నీతిమంతుడు. కష్టపడి పని చేస్తాడు. మల్లన్న చాలా మంచివాడు. ఊరిలోని జనం మల్లన్న మంచితనాన్ని మెచ్చుకునేవారు. మల్లన్న అందరికి చేదోడువాదోడుగా ఉండేవాడు.

6) కోమటిశెట్టి మల్లన్న గురించి రాజు గారికి ఏమని చెప్పాడు?

జ: కోమటిశెట్టి రాజు గారితో మల్లన్న తనను నెట్టివేయడంతో బురదలో పడిపోయానని ఒంటికి అంటిన బురదను రాజు గారికి చూపిస్తూ తన పరువు పోయిందని, తగిన న్యాయం చెప్పాలని రాజు గారిని కోరాడు.

7) రాజు గారు మల్లన్నకి డబ్బులు కోమటిశెట్టితో ఎందుకు ఇప్పించాడు?

జ: మల్లన్న పక్కకి జరగమని అరిచినా కూడా కోమటిశెట్టి వినిపించుకోలేదు. ఇంకా మల్లన్న కట్టెల మోపును అమ్మలేకపోవడం వల్ల రాజు గారు కోమటిశెట్టిని మల్లన్నకు డబ్బులు ఇవ్వవలసినదిగా న్యాయం తెలిపాడు.

8) కోమటిశెట్టి మల్లన్నకి ఎన్ని కాసులు చెల్లించాడు? ఏమి చెప్పాడు?

జ: కోమటిశెట్టి మల్లన్నను క్షమించమని కోరుతూ పది కాసులు చెల్లించాడు.

9) మల్లన్న రాజు గారి సభ నుండి ఆనందంగా ఎందుకు బయలుదేరాడు?

జ: మల్లన్న తనకి రాజు గారు శిక్ష విధిస్తాడని బాధపడసాగాడు. కాని రాజు గారు తగిన న్యాయం చేస్తూ పది కాసులు కోమటిశెట్టితో ఇప్పించడంతో ఎంతో ఆనందంగా మల్లన్న రాజు గారి సభ నుండి ఇంటికి బయలుదేరాడు.

10) ఈ కథలోని నీతి ఏమిటి?

జ: చేసిన తప్పుకి తప్పనిసరిగా శిక్షను అనుభవించాలి అన్నది ఈ కథలోని నీతి.

## IV. పదజాలం

### అ) వచనాలు

| | | | |
|---|---|---|---|
| 1) గిన్నె | – గిన్నెలు | 2) బరువు | – బరువులు |
| 3) కట్టె | – కట్టెలు | 4) ఉంగరం | – ఉంగరాలు |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 5) | ఆస్థానము - ఆస్థానాలు | | 6) | భటుడు - భటులు | |
| 7) | చేయి - చేతులు | | 8) | శిక్ష - శిక్షలు | |
| 9) | కాసు - కాసులు | | 10) | సభ - సభలు | |

**పేజీ నెం.61**

## ఆ) వ్యతిరేక పదాలు

1) న్యాయం × అన్యాయం  2) తప్పు × ఒప్పు
3) పెద్ద × చిన్న  4) విషాదం × ఆనందం
5) అమాయకము × తెలివిగల  6) భయం × నిర్భయం
7) సాయంత్రం × ఉదయం  8) గొప్పవాడు × పేదవాడు
9) తెలుపు × నలుపు  10) కోపం × ప్రశాంతం

## ఇ) పర్యాయ పదాలు

1) ఆనందం = సంతోషం, హర్షం
2) అనుమానం = సందేహం, శంక
3) ఆదేశం = ఆజ్ఞ, ఉత్తర్వు
4) ఆలస్యం = తామసం, జాప్యం
5) ఈశ్వరుడు = శివుడు, మహేశ్వరుడు
6) కీర్తి = ప్రఖ్యాతి, యశస్సు

## ఈ) ఖాళీలు పూరించండి.

1) మల్లన్న  2) మంచితనానికి మెచ్చుకునేవారు
3) జరగండి, జరగండి  4) తల  5) పది  6) ఆశ్చర్యం

## ఉ) సొంత వాక్యాలు

1) సంత : సంతలో రకరకాల వస్తువులు అమ్ముతుంటారు.
2) కట్టెలు : మల్లన్న కట్టెల మోపుతో సంతకి బయలుదేరారు.
3) శిక్ష : రాజు గారు తప్పుచేసిన వారిని శిక్షిస్తారు.
4) ఆందోళన : మురళి తాను పెంచుకుంటున్న కుక్క పిల్లకి దెబ్బ తగలడంతో ఆందోళన చెందసాగాడు.
5) కాసులు : కోమటిశెట్టి పది కాసులు మల్లన్నకి చెల్లించాడు.

## పేజీ నెం.62

**ఊ) వికృతి పదాలు**

1) ఆర్య = అజ్జి 2) కన్య = కన్నె 3) శ్రీ = సిరి

4) గ్రహము = గీము 5) తంత్రము = తంతె

**ఋ) ఖాళీలు పూరించండి.**

1) కోమటిశెట్టి 2) మల్లన్న 3) గరగరమనే

4) మోపు 5) అమాయకంగా

**VI. ప్రాజెక్టు పని**

**1) అవినీతి-నీతికి సంబంధించిన 10 వాక్యాలు వ్రాయండి.**

జ: అవినీతి మరియు నీతి ఒకదానికొకటి వ్యతిరేక పదాలు. నీతి నైతిక విలువలను చెబుతుంది. అవినీతి అనైతికతను ప్రోత్సహిస్తుంది. అవినీతి అంటే వ్యక్తిగత లాభాల కోసం అధికార దుర్వినియోగం, లంచం తీసుకోవడం, మోసం చేయడం మరియు స్వార్థం కోసం వక్రమార్గాలు తొక్కడం అవినీతి కిందకి వస్తాయి. ప్రతి ఒక్కరూ నిజాయితీగా ఉండి అవినీతిని అరికట్టాలి. లంచం ఇవ్వడం, తీసుకోవడం రెండూ నేరాలే. అవినీతి సమాజంలో అసమానతలకు మరియు అభివృద్ధికి ఆటంకం అవుతుంది. మన వ్యక్తిగత జీవితంలో మరియు వృత్తిలో నైతికంగా ఉండడం ముఖ్యం.

## పేజీ నెం.64

**అ) ఖాళీలు పూరించండి.**

1) న 2) అందు 3) యొక్క

4) వలన 5) ఓరి 6) కు

7) కంటె 8) వలన

**ఆ) ఖాళీలు పూరించండి.**

1) ఒప్పు 2) అనాసక్తిగా 3) తిరగక

4) నాకు 5) రాదు

**ఇ) సరిచేసి వ్రాయండి.**

1) ఆసక్తి 2) కరతాళ ధ్వనులు 3) శిరస్సు

4) కట్టెల మోపు 5) ఆందోళన 6) కోమటిశెట్టి

## పేజీ నెం.71

**II. చదవండి.**

**ఆ) వచనాలు**

| | | | |
|---|---|---|---|
| 1) తాబేలు | - తాబేళ్ళు | 5) గుట్ట | - గుట్టలు |
| 2) అడవి | - అడవులు | 6) కుందేలు | - కుందేళ్ళు |
| 3) దారి | - దారులు | 7) స్నేహితుడు | - స్నేహితులు |
| 4) విజయం | - విజయాలు | 8) కొండ | - కొండలు |

## పేజీ నెం.72

**III. స్వీయ రచన**

**అ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) నీ విజయానికి కారణమైనవాడే నిజమైన స్నేహితుడని కవి ఎందుకు అన్నాడు?

జ: ఆపదలో ఆదుకుని ఆపదని దాటించేవాడు నిజమైన స్నేహితుడు. ఓడిపోతున్న తాబేలుని వీపు పైకి ఎక్కించుకుని గమ్యస్థానానికి చేర్చిన కుందేలు తాబేలుకి నిజమైన స్నేహితుడు. నిజమైన స్నేహితులు తన స్నేహితుని గెలుపులో ఆనందాన్ని చూస్తాడు. అటువంటి వారిని నిజమైన స్నేహితులు అని అంటారు.

2) గెలుపు అనేది శ్రమను బట్టి ఉంటుంది అన్నదానిని గురించి వివరించండి?

జ: శ్రమకు తగ్గ ఫలితం అని అంటారు కదా! అదే విధంగా గెలుపు అనేది కూడా పడిన కష్టాన్ని బట్టి ఉంటుంది. పనికి సరిపడ శ్రమ పడితే గెలుపును గూర్చి ఎదురుచూడనవసరం లేదు. సంవత్సరం అంతా చదివితే సంవత్సరం చివరన పెట్టే పరీక్షలలో పాస్ అవుతామా లేక ఫెయిల్ అవుతామా అని ఎదురుచూడనవసరం లేదు.

3) మొదటిసారి తాబేలు గెలవడానికి కారణం ఏమిటి?

జ: అలుపన్నది లేకుండా తనకున్న కొద్దిపాటి వేగంతో ఎక్కడా ఆగకుండా గమ్యానికి చేరి విజయం సాధించింది.

4) తాబేలు ఎందుకు విచారంగా తిరగసాగింది?

జ: కుందేలు వేగం చూసి తాను కుందేలుతో సమానంగా పరిగెత్తి గమ్యం చేరుకోలేనని విచారంగా తిరగసాగింది.

5) ఈ పాఠానికి మరో పేరు పెట్టండి?

జ: విజయకేతనం

**ఆ) ఖాళీలు పూరించండి.**

1) కుందేలు  2) విజయం  3) మధ్య

4) ఇద్దరు  5) గమ్యం

**ఇ) పర్యాయ పదాలు**

1) ఇల్లు = గృహము, సదనం

2) ఆనందం = సంతోషం, మోదం

3) ఆకారం = రూపం, స్వరూపం

4) ఓర్పు = సహనం, క్షమ

5) కన్నీరు = అశ్రువులు, భాష్పాలు

6) తీపి = మధురం, తియ్యదనం

**ఈ) సొంత వాక్యాలు**

1) పరుగుపందెం : కుందేలు, తాబేలు మధ్య పరుగుపందెం జరిగింది.

2) గెలుపు–ఓటమి : మనం పడే కష్టాన్ని బట్టి గెలుపు ఓటములు ఉంటాయి.

3) ఆనందం : గోపి ఆటలలో గెలవడంతో అమితానందపడ్డాడు.

4) శ్రమ : గిరిజ పరీక్షలలో పాసై, శ్రమకి తగిన ఫలితం పొందింది.

5) విచారం : సరళ ఆటలలో ఓడిపోయినందుకు చాలా విచారంగా ఉంది.

**పేజీ నెం.73**

**ఉ) వ్యతిరేక పదాలు**

1) ఆనందం × విచారం  2) సంతోషం × దుఃఖం

3) గెలుపు × ఓటమి  4) మొదలు × చివర

5) విజయం × అపజయం

**ఊ) పదాలు విడదీయండి.**

1) ఇల్లు వాకిలి = ఇల్లు + వాకిలి

2) పని పాట = పని + పాట

3) చీకటి వెలుగులు = చీకటి + వెలుగులు

4) కూడుగుడ్డ = కూడు + గుడ్డ

5) కష్టసుఖాలు = కష్టం + సుఖం

6) తోడునీడ = తోడు + నీడ

7) ఇరుగుపొరుగు = ఇరుగు + పొరుగు

8) కుడిఎడమ = కుడి + ఎడమ

9) కూరగాయలు = కూర + గాయలు

10) కలిమిలేములు = కలిమి + లేములు

## పేజీ నెం.75

**అ) వ్యతిరేక పదాలు**

1) సంతోషం × విచారం

2) నవ్వడం × ఏడవడం

3) నేడు × రేపు

4) నిదానంగా × తొందరగా

5) కృతజ్ఞత × కృతఘ్నత

**ఆ) ఖాళీలు పూరించండి.**

1) చిన్నగా

2) బాధపడుతూ

3) కుందేలు, తాబేలు

4) విజయం సాధించినట్లుగా

5) ఓటమి

**ఇ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) కుందేలు, తాబేలు

2) చివరికి ఇద్దరు గెలిచారు.

3) విజయం సాధించాలంటే తగిన శ్రమ పడాలి.

4) తాబేలు నిదానం వల్ల వెనకబడింది.

**ఈ) పదాలు వ్రాయండి.**

1) కల – లత – తలుపు – పులుపు – పురుగు – గులాబీ